ONE click
ePaper
www.shanmukhavelugu.com

RNI : APTEL / 2003 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF PEN

PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 178
ఆదివారం 05 జూలై 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)



గంట్యాడ మండలం గొర్రెపాటి బుచ్చి అప్పారావు తాటిపూడి జలాశయం నుంచి శుక్రవారం హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి కొండపల్లి శ్రీనివాస్ నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రజలందరూ ఆనందంగా జీవించాలని సీఎం చంద్రబాబు నాయుడు కోరుకుంటున్నారని చెప్పారు. ఆ దిశగా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని వివరించారు. రైతులు సాగు చేస్తున్న ప్రతి ఎకరాకు నీరు అందిస్తామన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ▶మిగతా 2లో

## రాష్ట్ర అభివృద్ధి చూడలేకే జగన్ కుట్రలు: ఎంపీ కలిశెట్టి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)

ఉత్తరాంధ్ర ప్రగతిని కళ్లారా చూస్తున్నామని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఏపీలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే మార్గదర్శకమని చెప్పారు. విజయనగరం జిల్లా రాజాం తెదేపా కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకే జగన్ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. " రాష్ట్ర పరువును దిల్లీలో తీసేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారు. సొంత జిల్లా కడపలో స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన చేసినా పూర్తి చేయలేదు. ఐదేళ్లలో ఒక్కపని కూడా పూర్తి చేయలేకపోయారు. ▶మిగతా 2లో

## వారసత్వ భూములపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం.. ఇక ఆఫీసుల చుట్టూ తిరగనక్కర్లేదు!

వారసత్వ భూములకు ఆటో మ్యుటేషన్ విధానం అమలు
రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే రెవెన్యూ రికార్డుల్లో వారసుల పేర్లు
మ్యుటేషన్ కోసం రెవెన్యూ
కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలకు చెక్
రూ.10 లక్షల లోపు విలువైన
భూమికి స్టాంప్ డ్యూటీ కేవలం రూ.100
వీలునామా లేకపోతే రిజిస్ట్రేషన్ సమయంలో
ఎఫ్ఎంసీ తప్పనిసరి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)

ఆంధ్రప్రదేశ్‌లో వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూముల బదలాయింపు ప్రక్రియను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. ఇప్పటికే నామమాత్రపు స్టాంప్ డ్యూటీతో రిజిస్ట్రేషన్లకు అనుమతించిన సర్కార్, తాజాగా మరో కీలక ముందడుగు వేసింది. వారసత్వ ఆస్తుల పంపకాల దస్తావేజు రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే, ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ (రెవెన్యూ రికార్డుల్లో పేరు మార్పిడి) జరిగేలా కొత్త విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఈ నిర్ణయంతో భూ యజమానులు ▶మిగతా 2లో

# ఆదర్శ గ్రామంగా నలగంపల్లె..

## కుప్పం అంతటా 'నెట్ జీరో' మోడల్



- కుప్పంలో సీఎం చంద్రబాబు రెండో రోజు పర్యటన
- 'నెట్ జీరో' విధానాన్ని పాటిస్తున్న నలగంపల్లె గ్రామంలో పర్యటన
- సౌర విద్యుత్ వినియోగంతో నెలకు రూ.400 ఆదా చేసుకుంటున్న గ్రామస్థులు
- ఈ విధానాన్ని కుప్పం అంతటా అమలు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం
- సర్క్యులర్ ఎకానమీని ప్రోత్సహించాలని, ఈవీలను చేర్చాలని సూచన

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)

సీఎం చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో రెండో రోజు పర్యటన కొనసాగించారు. ఈ పర్యటనలో భాగంగా, ఆయన నలగంపల్లె గ్రామాన్ని సందర్శించి, అక్కడి ప్రజలు అవలంబిస్తున్న వినూత్న 'నెట్ జీరో' విధానాన్ని ఆసక్తిగా పరిశీలించారు. సౌర విద్యుత్ వినియోగం, వ్యర్థాల నిర్వహణ, నీటి పొదుపు వంటి పద్ధతులతో ఆదర్శంగా నిలుస్తున్న ఈ గ్రామంపై ఆయన ప్రశంసలు కురిపించారు. శనివారం ఉదయం నలగంపల్లె గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి, స్థానిక ప్రజలతో కలిసిపోయారు. ఓ గ్రామస్థుని ఇంటికి స్వయంగా వెళ్లి, వారు ఏర్పాటు చేసుకున్న రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థను పరిశీలించారు. "ఎన్ని ప్యానెళ్లు పెట్టారు? ఉత్పత్తి అయ్యే విద్యుత్ ఇంటి అవసరాలకు సరిపోతుందా?" అని ఆరా తీశారు. సౌర విద్యుత్‌తోనే ఇండక్షన్ స్టవ్‌లను వినియోగిస్తూ వంట చేసుకుంటున్నామని, దీనివల్ల గ్యాస్ సిలిండర్ ఖర్చుతో పాటు నెలకు సుమారు రూ.400 వరకు ఆదా చేసుకోగలుగుతున్నామని గ్రామస్థులు ముఖ్యమంత్రికి వివరించారు. గ్యాస్ లీకేజీ వంటి ప్రమాదాల భయం కూడా తప్పిందని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నలగంపల్లె గ్రామస్థులు అనుసరిస్తున్న వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థ, కిచెన్ కంపోస్ట్ ద్వారా సేంద్రియ ఎరువుల తయారీ, టెర్రస్ గార్డెనింగ్ వంటి విధానాలను చంద్రబాబు అభినందించారు. నలగంపల్లె గ్రామంలో అనుసరిస్తున్న ఈ విధానాన్ని ఒక కేస్ స్టడీగా తీసుకుంటామని ప్రకటించారు. ఈ 'నెట్ జీరో' విధానాన్ని కుప్పం నియోజకవర్గం వ్యాప్తంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, ఈ విధానంలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని కూడా చేర్చాలని, 'సర్క్యులర్ ఎకానమీ'ని ప్రోత్సహించాలని ▶మిగతా 2లో

## జగన్ చెబుతున్న 'మావిగన్'... తూటా లేని గన్: లంకా దినకర్



మావిగన్ అనే గన్ పేలదంటూ దినకర్ సెటైర్లు
అయోమయం జగన్నాథం అనేలా జగన్ తీరు ఉందని ఎద్దేవా
సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా కూటమి సర్కార్ ముందుకు సాగుతోందని వ్యాఖ్య

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)

వైసీపీ అధినేత జగన్ పై బీజేపీ నేత, ఇరవై సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాజధాని అంశంపై ▶మిగతా 2లో

## ప్రత్యేక డిజిటైజేషన్ శిబిరాలు నిర్వహించాలి: ఆర్డీవో

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)



ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ-2026లో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని బీఎల్‌వోలను విజయనగరం ఆర్డీవో సనపాల సుధాసాగర్ కోరారు. కలెక్టర్ ఎస్.రాంసుందర రెడ్డి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సూచనల మేరకు జూలై 4, 2026 (శనివారం), జూలై 5, 2026 (ఆదివారం)డివిజన్లలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రత్యేక డిజిటైజేషన్ శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, ▶మిగతా 2లో

## మధ్యవర్తిత్వంలో పాకిస్థాన్‌తో పోలిక.. చైనా జర్నలిస్టుకు భారత రాయబారి గట్టి కౌంటర్

పశ్చిమాసియా మధ్యవర్తిత్వంపై
పాక్‌తో పోలికను తిరస్కరించిన భారత్
రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలను చూస్తేనే తేడా తెలుస్తుందన్న రాయబారి
ఆ పోలిక అన్యాయమని చైనాలో స్పష్టం చేసిన విక్రమ్ దొరైస్వామి
మధ్యవర్తిత్వానికి ఇప్పటికే చాలా దేశాలున్నాయని వెల్లడి
జాతీయ ప్రయోజనాల ఆధారంగానే నిర్ణయాలు ఉంటాయని ఉద్ఘాటన



పశ్చిమాసియా వివాదంలో మధ్యవర్తిత్వానికి సంబంధించి భారత్‌ను పాకిస్థాన్‌తో పోల్చడం సరికాదని, అది అత్యంత అహేతుకమైన పోలిక అని చైనాలోని భారత రాయబారి విక్రమ్ దొరైస్వామి స్పష్టం చేశారు. ప్రతి దేశం తన జాతీయ ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకునే నిర్ణయాలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. శనివారం బీజింగ్‌లోని ఓ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 14వ ప్రపంచ శాంతి ఫోరంలో విక్రమ్ దొరైస్వామి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఓ చైనా జర్నలిస్టు, పశ్చిమాసియాలో ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతల నెలకొన్న తరుణంలో పాకిస్థాన్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేస్తోందని, ఈ విషయంలో భారత్ పాత్ర ఏమిటని ప్రశ్నించారు. దీనికి దొరైస్వామి సూటిగా సమాధానమిచ్చారు. ▶మిగతా 2లో



## రామ మందిర విరాళాల చోరీ కేసు.. రోజుకు రూ.8 లక్షలు మాయం?

విరాళాల లెక్కల్లో భారీ తేడా
ఎస్‌బీఐ సిబ్బంది పాత్రపై దర్యాప్తు
ఇప్పటికే ఎనిమిది మంది నిందితుల అరెస్టు
ఆడిట్ నివేదికల పునఃపరిశీలనకు అవకాశం
ట్రస్ట్ మాజీ పదాధికారులపై విచారణ
ఆస్తులు, ఆదాయ వనరులపై ఆరా

2

## మంత్రి నారా లోకేశ్ కు దక్షిణ కొరియా అధికారిక ఆహ్వానం...

జూలై 5 నుంచి 11 వరకు కొరియాలో పర్యటన
ద్వైపాక్షిక సంబంధాలు, పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన ఎజెండా
ఎల్జీ, హ్యోసంగ్ వంటి దిగ్గజ సంస్థలతో కీలక సమావేశాలు
సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం కొరియాలో ప్రత్యేక రోడ్ షో

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ దక్షిణ కొరియాలో పర్యటించనున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే ఉద్దేశంతో తమ దేశంలో పర్యటించాలని



రిపబ్లిక్ ఆఫ్ కొరియా (దక్షిణ కొరియా) ప్రభుత్వం ఆయన్ను అధికారికంగా ఆహ్వానించింది. ఈ మేరకు ఆయన జూలై 5 నుంచి 11వ తేదీ వరకు కొరియాలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా మంత్రి లోకేశ్.. కొరియాలోని పలు మంత్రిత్వ శాఖల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో కీలక సమావేశాల్లో పాల్గొంటారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని చెన్నైలోని దక్షిణ కొరియా కాన్సులేట్ జనరల్ చాంగ్ న్యూన్ కిమ్, మంత్రి లోకేశ్ కు పంపిన ఆహ్వాన లేఖలో పేర్కొన్నారు. భారత్-కొరియా మధ్య సంబంధాలను మరింత పటిష్ఠం చేయడంలో ఈ పర్యటన ఒక కీలక ముందడుగు అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ▶మిగతా 2లో

వెలుగు

ePaper
www.shanmukhavelugu.com



మొదటి పేజీ తరువాయి

# ఆదర్శ గ్రామంగా నలగంపల్లె..

## కుప్పం అంతటా 'నెట్ జీరో' మోడల్

సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటికే ఇండక్షన్ స్టవ్‌లను వినియోగిస్తున్నామని చంద్రబాబు గుర్తుచేశారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోందని, ఈ నెట్ జీరో విధానం వారికి మరింత ప్రయోజనకరంగా ఉంటుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. కుప్పం నియోజకవర్గంలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ద్వారా 7,489 మంది ఎస్సీ, ఎస్టీలు, 39,215 మంది బీసీలు, 7,381 మంది ఓసీలకు లబ్ధి చేకూరేలా తక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపీ శ్రీ భరత్, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు గంట్యాడ శ్రీదేవి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చూడలేకే జగన్ కుట్రలు: ఎంపీ కలిశెట్టి

అభివృద్ధిలో ఏపీ అగ్రస్థానానికి చేరుకుంటుందని మోదీ ప్రశంసించారు. విద్య, ఐటీ, నీటిపారుదల రంగాల్లో ఏపీని ప్రధాని మెచ్చుకున్నారు. మౌలిక వసతులు, సాగు, సాంకేతికత రంగాల్లో రాష్ట్రాన్ని ప్రశంసించారు. మిగతా రాష్ట్రాలు రోల్ మోడల్‌గా తీసుకోవాలని మోదీ చెప్పారు. కానీ, జగన్ మాత్రం విమర్శిస్తూనే ఉన్నారు. ప్రజలు.. వైకాపాకి భవిష్యత్‌లో మరింత బుద్ధి చెప్పడం ఖాయం" అని కలిశెట్టి అన్నారు.

# వారసత్వ భూములపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం.. ఇక ఆఫీసుల చుట్టూ తిరగనక్కర్లేదు!

మ్యుటేషన్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు తప్పనున్నాయి.

**పాత పద్ధతికి స్వస్తి.. కొత్త విధానం ఇలా**

ఇంతకుముందు, కుటుంబ పెద్ద మరణానంతరం వారసులు తమ పేర్ల మీదకు భూమిని మార్చుకోవాలంటే ఎన్నో ఇబ్బందులు పడేవారు. ముందుగా గ్రామ, వార్డు సచివాలయాల్లో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ (ఎఫ్ఎంసీ) కోసం దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత రెవెన్యూ అధికారులను ఆశ్రయించి మ్యుటేషన్ చేయించుకోవాల్సి వచ్చేది. ఈ ప్రక్రియ ఆలస్యం కావడంతో పాటు, రైతులకు శ్రమ, ఖర్చుతో కూడుకున్నదిగా ఉండేది. తాజా విధానం ప్రకారం, కుటుంబ సభ్యులు తమ మధ్య ఆస్తులను పంచుకుంటూ రాసుకున్న పంపకాల దస్తావేజును సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించిన వెంటనే, ఆ సమాచారం ఆన్‌లైన్‌లో రెవెన్యూ శాఖకు చేరుతుంది. దీని ఆధారంగా రెవెన్యూ రికార్డుల్లో వారసుల పేర్లను నమోదు చేసే 'ఆటో-మ్యుటేషన్' ప్రక్రియ పూర్తవుతుంది. దీంతో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఏకకాలంలో జరిగిపోతాయి.

**వీలునామా లేకపోతే ఎఫ్ఎంసీ తప్పనిసరి**

అయితే, ఈ ప్రక్రియలో ప్రభుత్వం ఒక ముఖ్యమైన నిబంధనను చేర్చింది. కుటుంబ పెద్ద (తాత, తండ్రి లేదా తల్లి) ఎలాంటి వీలునామా రాయకుండా మరణిస్తే, వారసులు ఆస్తి పంపకాల దస్తావేజును రిజిస్ట్రేషన్ చేసే సమయంలో తప్పనిసరిగా ఎఫ్ఎంసీ సమర్పించాల్సి ఉంటుంది. వీలునామా ఉంటే ఈ నిబంధన వర్తించదు.

**రైతులకు భారీ ఊరట**

గతంలో ఏపీ ప్రభుత్వం వారసత్వ భూముల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రూ. 10 లక్షల లోపు విలువైన వ్యవసాయ భూమికి కేవలం రూ. 100 స్టాంప్ డ్యూటీగా, రూ. 10 లక్షలు దాటితే రూ. 1,000గా నిర్ణయించింది. ఇప్పుడు రిజిస్ట్రేషన్‌ను మ్యుటేషన్‌తో అనుసంధానించడం వల్ల రైతులకు పూర్తిస్థాయిలో హక్కులు వేగంగా లభిస్తాయి. పట్టాదారు పాస్‌పుస్తకాలు సకాలంలో చేతికి అందడంతో పాటు ప్రభుత్వ పథకాలు, బ్యాంకు రుణాలు పొందడం కూడా సులభతరం అవుతుంది. ఈ సమీకృత విధానం పరిపాలనలో పారదర్శకతను పెంచడంతో పాటు, రైతులకు భరోసా కల్పిస్తుందని అధికారులు చెబుతున్నారు.

# జగన్ చెబుతున్న 'మావిగన్'... తూటా లేని గన్: లంకా దినకర్

జగన్‌కు కనీస అవగాహన లేదని విమర్శించారు. 'మావిగన్' అనేది తూటా లేని గన్ అని... ఆ గన్ పేలదంటూ సెటైర్ వేశారు. "నిన్న మూడు రాజధానులు మా నినాదం అన్నారు. ఈరోజు మావిగన్ మా నినాదం అంటున్నారు. రేపు ఏం చెబుతారో తెలియదు. 'అయోమయం జగన్నాథం మా నినాదం' అనే విధంగా జగన్ తీరు ఉంది" అంటూ ఎద్దేవా చేశారు. ప్రధాని మోదీ సంకల్పం వికసిత్ భారత్, సీఎం చంద్రబాబు ధ్యేయం స్వర్ణాంధ్రప్రదేశ్ అని చెప్పిన లంకా దినకర్... జగన్ సంకల్పం మాత్రం 'వినాశక ఏపీ' అని మండిపడ్డారు. డబుల్ ఇంజన్ సర్కార్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతోందని... పోలవరం, వెలిగొండ ప్రాజెక్టులు, హార్టికల్చర్ హబ్ ద్వారా రాయలసీమ, మార్కాపురం తదితర ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. జగన్ ఈ అభివృద్ధి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి 'మావిగన్' వంటి విషం కక్కుతున్నారని ఆరోపించారు.

# ప్రత్యేక డిజిటైజేషన్ శిబిరాలు నిర్వహించాలి: ఆర్డీవో

మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు జూలై 4, 5 తేదీల్లో ప్రత్యేక డిజిటైజేషన్ శిబిరాల్లో పాల్గొనాలని కోరారు. ప్రతి బీఎల్ఓ ప్రత్యేక శిబిరాలకు తప్పనిసరిగా హాజరై పెండింగ్‌లో ఉన్న ఎన్యుమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని కోరారు.

# మధ్యవర్తిత్వంలో పాకిస్థాన్‌తో పోలిక.. చైనా జర్నలిస్టుకు భారత రాయబారి గట్టి కౌంటర్

"భారత్‌ను పాకిస్థాన్‌తో పోల్చడం కొంత అన్యాయమైన విషయం. ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను పరిశీలిస్తేనే మీకు వాస్తవాలు అర్థమవుతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ వ్యవస్థలో ఏ దేశం ఎలాంటి పాత్ర పోషిస్తోందన్న అంశం ఆధారంగానే వాటిని అంచనా వేయాలని సూచించారు.

పశ్చిమాసియా వివాదంలో ఇప్పటికే పలు దేశాలు మధ్యవర్తిత్వానికి ప్రయత్నిస్తున్నాయని, ఈ రద్దీలో తాము చేరడం వల్ల ప్రత్యేకంగా ప్రయోజనం ఏమీ ఉండదని దొరైస్వామి అభిప్రాయపడ్డారు. గతంలో భారత్ ఇటువంటి పాత్రలు పోషించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో దీనివల్ల ఆశించిన ఫలితంఉండదని స్పష్టం చేశారు. పశ్చిమాసియా, ఉక్రెయిన్ వంటి అంతర్జాతీయ సంక్షోభాల పరిష్కారంలో చైనా కూడా మధ్యవర్తిత్వానికి చొరవ చూపలేదన్న విషయాన్ని ఆయన పరోక్షంగా గుర్తుచేశారు. అగ్ర దేశాలు తమ వ్యూహాత్మక ప్రయోజనాలకు అనుగుణంగానే ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటాయని ఆయన వివరించారు.

# రామ మందిర విరాళాల చోరీ కేసు.. రోజుకు రూ.8 లక్షలు మాయం?

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,జూలై 04)**

రామ మందిరం విరాళాల దుర్వినియోగం కేసు దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆలయ హుండీల నుంచి రోజుకు రూ.6 నుంచి రూ.8 లక్షల వరకు దారి మళ్లించినట్లు సిట్ అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. బ్యాంకు అధికారుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా ఈ లెక్కలు తేలినట్లు సమాచారం. దర్యాప్తు ప్రకారం.. కుంభకోణం బయటపడకముందు శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ ఖాతాల్లో రోజుకు రూ.16-18 లక్షల వరకు నగదు జమయ్యేది. కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత అదే మొత్తం రూ.24-26 లక్షలకు పెరిగినట్లు బ్యాంకు అధికారులు సిట్‌కు వివరించారు. ఈ వ్యత్యాసాన్ని బట్టి రోజూ భారీ మొత్తంలో నగదు మాయమైనట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఆలయ హుండీల్లోని నగదు లెక్కింపు బాధ్యతను ఎస్‌బీఐ నిర్వహిస్తోంది. ఇందుకోసం ఓ ప్రైవేట్ ఏజెన్సీ సేవలు తీసుకుంది. ఈ ప్రక్రియలో ఎస్‌బీఐ సిబ్బంది పాత్రపైనా సిట్ దృష్టి సారించింది. ఒప్పంద నిబంధనలు ఎందుకు పాటించలేదని, నగదు లెక్కింపులో ప్రైవేట్ సిబ్బందికి కీలక బాధ్యతలు ఎలా అప్పగించారనే అంశాలపై బ్యాంకు అధికారులను ప్రశ్నించింది.

దర్యాప్తులో భాగంగా రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి, ప్రధాన నిందితుడు సుభాష్ శ్రీవాస్తవ సహా ఇప్పటివరకు ఎనిమిది మందిని అరెస్టు చేశారు. హుండీల్లోని నగదును బయటకు తీసుకురావడం, లెక్కింపునకు పంపించడం, అనంతరం బ్యాంకుకు అప్పగించడం అతని బాధ్యతగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ కేసులో 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)'తోనూ మనీలాండరింగ్ కోణంలో విచారణ జరిపించాలని అయోధ్య పోలీసులు నిర్ణయించారు. డబ్బు ఎక్కడికి వెళ్లిందనే అంశంపై లోతుగా దర్యాప్తు చేయనున్నారు. మరోవైపు ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్‌రాయ్, ట్రస్టీలు అనిల్ మిశ్రా, గోపాల్‌రావులను సిట్ రెండోసారి విచారించింది. వారి ఆస్తులు, ఆదాయ వనరులు, ఆలయ నిర్మాణం, భూకొనుగోళ్లలో జరిగినట్లు ఆరోపణలు ఉన్న అక్రమాలపైనా ఆరా తీసింది. అవసరమైతే ట్రస్ట్ ఆడిట్ నివేదికలను మరోసారి పరిశీలించే అవకాశమున్నట్లు తెలుస్తోంది.

# మంత్రి నారా లోకేశ్ కు దక్షిణ కొరియా అధికారిక ఆహ్వానం...

**లోకేశ్ పర్యటన షెడ్యూల్**

జులై 5న సియోల్‌లో ఇండియా డయాస్పోరా ఏర్పాటు చేసే ఆత్మీయ సమావేశానికి హాజరై అక్కడి భారతీయులు, ముఖ్యంగా తెలుగువారిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. జులై 6వ తేదీన దక్షిణ కొరియాకు చెందిన టెక్ స్టార్టప్ సంస్థల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని, పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. అనంతరం, హ్యోసంగ్ భారీ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు టకేషి యొకోటా, సియోల్ సెమీకండక్టర్స్ వైస్ ప్రెసిడెంట్ టేహ్యూంగ్ లీతో లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమవుతారు. జులై 7న ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్ దిగ్గజం ఎల్జీ టవర్స్‌లో కీలక సమావేశం జరగనుంది. ఎల్జీ కెమ్ గ్లోబల్ స్ట్రాటజీ సెంటర్ ప్రెసిడెంట్ యున్ జు కోహ్ ఏర్పాటు చేసిన విందు సమావేశంలో లోకేశ్ పాల్గొంటారు. ఈ భేటీకి ఎల్జీ అనుబంధ సంస్థల ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందాలు కూడా హాజరుకానున్నాయి. జులై 8వ తేదీన కొరియన్ మెరైన్ అక్విప్‌మెంట్ అసోసియేషన్ ప్రతినిధులతో భేటీ ఉంటుంది. జులై 9న కొరియన్ పొలిటికల్ అఫైర్స్, ఇంటర్నేషనల్ ట్రేడ్ & ఇన్వెస్ట్‌మెంట్స్ విభాగాల డిప్యూటీ మంత్రులతో వేర్వేరుగా భేటీ అవుతారు. జులై 10వ తేదీన వివిధ సంస్థల ప్రతినిధులతో పెట్టుబడుల గురించి చర్చించడంతో పాటు, కొరియా ఆటో ఇండస్ట్రీ కోఆపరేషన్ ఏజెన్సీ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతారు. అదే రోజు రాత్రి, విశాఖలో జరగనున్న సీఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్-2026ను విజయవంతం చేయాలని కోరుతూ కొరియా కంపెనీల ప్రతినిధులతో నిర్వహించే ప్రత్యేక రోడ్ షోలో పాల్గొంటారు. 11వ తేదీన దక్షిణ కొరియా నుంచి తిరిగి రానున్నారు. ఈ పర్యటన ద్వారా ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యురాలిగా బి మఠం వాసి టి చైతన్య

## ఆహార, పౌర సరఫరాల శాఖ జీఓ విడుదల
## ప్రత్యేక వర్గం (ఎస్సీ) ప్రతినిధిగా ఎంపిక
## మూడేళ్ల పాటు పదవిలో కొనసాగింపు

**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జూలై 4)**



వైఎస్సార్ కడప జిల్లాకు రాష్ట్ర స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పునర్ నియమించిన రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీలో బి మఠం మండలం నాగిశెట్టిపల్లె గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, గ్రామీణ రిఫార్మేటివ్ సొసైటీ ప్రతినిధి టి చైతన్యకు సభ్యురాలిగా చోటు దక్కింది. ఈ మేరకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌర సరఫరాల శాఖ జూన్ 30న అధికారిక జీఓ జారీ చేసింది. ఆహార భద్రత, ఆరోగ్యం, పోషకాహార రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థల నుంచి ప్రత్యేక వర్గం (ఎస్సీ) కోటాలో జిల్లా నుండి చైతన్యను ఈ కీలక పదవికి ఎంపిక చేశారు. పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ శాఖ మంత్రి అధ్యక్షుడిగా వ్యవహరించే ఈ ఉన్నత స్థాయి కమిటీ పదవీకాలం మూడు సంవత్సరాల పాటు ఉంటుంది. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్ దుకాణాల) పనితీరును పర్యవేక్షించడం, ఆహార భద్రత, పోషకాహార పథకాల అమలును నిరంతరం పరిశీలిస్తూ వినియోగదారుల హక్కుల పరిరక్షణపై ప్రభుత్వానికి ఈ కమిటీ సూచనలు చేయనుంది. బి మఠం మండలానికి చెందిన మహిళకు రాష్ట్ర స్థాయి కమిటీలో ప్రాతినిధ్యం లభించడం పట్ల స్థానికులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ చైతన్యకు అభినందనలు తెలిపారు.

# మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు కు పోలీసుల ఘన నివాళులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 4)**

స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు, అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 129వ జయంతి సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు ఎఆర్ డీఎస్పీ కె శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, బ్రిటిష్ పాలకుల గుండెల్లో సింహస్వప్నంగా నిలిచిన విప్లవ జ్యోతి, భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను కొనియాడారు. మన్యం ప్రజల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, కేవలం 27 ఏళ్ల వయసులోనే ప్రాణత్యాగం చేసిన విప్లవ జ్యోతి ఆయనేనని, ఆయన దేశభక్తి, జాతీయవాద స్ఫూర్తి భారతీయుల హృదయాల్లో జ్వాలలు రగిలించిందని అన్నారు. అల్లూరి సీతారామరాజు సాగించిన సాయుధ పోరాటం తెలుగు జాతి చరిత్రలో గొప్ప ఘట్టంగా చిరస్థాయిగా నిలిచిపోతుందని, తెలుగు జాతి తెగువకు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఈ జయంతి సందర్భంగా ఆ మహావీరుడిని మనమందరం స్మరించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సీతారామిరెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో రోజు రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలను ప్రారంభించిన చిట్యాల వెంగల్ రెడ్డి



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జూలై 4)**

మండలంలోని చట్లమిట్ట పంచాయతీ పరిధిలోని రాజంపల్లి గ్రామంలో వెలసిన గొంద్రాలి కొండ తిరుమలనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి పశు ప్రదర్శనలను ఎద్దుల పందేలను రెండవ రోజు ప్రారంభించిన యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి ,పెద్దారవీడు మండల టీడీపీ నాయకులు దుగ్గెంపూడి కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వంగవీటి మోహన రంగా 79వ జయంతి వేడుకల్లో జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జూలై 4)**

వంగవీటి మోహన రంగా 79వ జయంతి కార్యక్రమం ఒంగోలు పట్టణం నందు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వంగవీటి మోహనరంగా విగ్రహానికి జిల్లా ఎంపీటీసీ సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంగవీటి మోహనరంగా పేద ప్రజల గుండె చప్పుడు అని తెలియజేశారు ఆయన భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన ఆశయాలు ఎప్పటికీ బతికే ఉన్నాయని ఆ ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు జేఏసీ కన్వీనర్ కొక్కిరాల సంజయ్ కుమార్, కాపు నాయకులు, రంగా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన న్యాయ సేవల శిబిరం ప్రారంభం





**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 4)**

జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ వారి సూచనల మేరకు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి క్యాలెండర్ యాక్టివిటీస్ లో భాగంగా నూతన న్యాయ సేవల శిబిరం అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ సత్యా నంద్ అన్నారు. శనివారం పట్టణంలోని జనార్ధన స్వామి దేవాలయ ఆవరణలో చిల్డ్రన్ కోసం నిర్వహించిన వినూత్న తరహాలో నిర్వహించిన న్యాయ సేవలు శిబిరాన్ని న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట ప్రకారం పిల్లలకు కల్పించిన హక్కులను న్యాయ స్థానాలు తూచా తప్పక పాటిస్తాయని అదే విధంగా ఎటువంటి న్యాయ సహాయం అవసరమైన అర్హత కలిగిన వారికి న్యాయ సలహాలు, న్యాయ సేవలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థలు, మండల న్యాయ సేవ అధికార కమిటీలు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా పిల్లలకు చిన్నతనం నుండే చట్టాల పట్ల అవగాహన కలిగించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని భవిష్యత్తులో మంచి పౌరులుగా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ నుండి అవసరమైన సహకారాన్ని అందిస్తున్నామని అదేవిధంగా న్యాయ సేవ అధికార సంస్థలు నిర్వహించే న్యాయ విజ్ఞాన సదస్సులకు విస్తృతమైన ప్రచారం కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ న్యాయమూర్తి సిహెచ్ వి రామకృష్ణ కందుకూరు పట్టణ న్యాయస్థానానికి సంబంధించిన సీనియర్ సివిల్ న్యాయమూర్తి కేకెవి బుల్లి కృష్ణ, కందుకూరు పట్టణ డిఎస్పీ బాలసుబ్రమణ్యం, జూనియర్ సివిల్ న్యాయమూర్తులు దుర్గా కళ్యాణి, అన్నపూర్ణ, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీధర్ నాయుడు, పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

05.07.26 ఆదివారం


# వెలుగు కథనం పై రాష్ట్ర స్థాయిలో చర్చ

- విద్యాశాఖ సోషల్ మీడియాలో పోస్ట్
- మంత్రి లోకేష్ దృష్టికి కనిగిరి కథనం
- షణ్ముఖ వెలుగు యాజమాన్యానికి ఉపాధ్యాయ వర్గం ప్రశంసల జల్లు







(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 4)

" హెయిర్ స్టైల్ మార్చమన్నందుకు ఎమ్మెల్యేకు ఫిర్యాదు" అనే శీర్షికతో షణ్ముఖ వెలుగు దినపత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనం పై రాష్ట్ర విద్యాశాఖలో తీవ్ర చర్చనీయాంశమైంది. కనిగిరి ప్రభుత్వ పాఠశాలలోని కొద్ది మంది విద్యార్థులు హెయిర్ స్టైల్ జుగుప్సాకరంగా ఉండడంతో ఇన్‌ఛార్జి హెచ్ ఎం కోటిరత్నం వారిని మందలించడం, వారు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసేందుకు ఆయన కార్యాలయానికి వెళ్ళిన విషయం పాఠకులకు విధితమే.... షణ్ముఖ వెలుగు లో వచ్చిన కథనం పై ఉపాధ్యాయ వర్గాల్లో తీవ్ర చర్చ జరగడంతో పాటు ఉపాధ్యాయ వర్గాలు షణ్ముఖ వెలుగు కథనాన్ని ప్రశంసించారు. ఉపాధ్యాయ సంఘ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి ఈ కథనాన్ని తీసుకెళ్ళారు. స్పందించిన మంత్రి వెనువెంటనే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు హెయిర్ స్టైలే ఈ విధంగా ఉండాలని పైన ఫోటోలు పెట్టి వాటి కింద ఏ విధంగా హెయిర్ స్టైల్ ఉండకూడదో తెలియజేసే ఫోటోలను ప్రచురించి విద్యాశాఖ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. సోషల్ మీడియాలో విద్యాశాఖ పెట్టిన పోస్టుతో పాటు షణ్ముఖ వెలుగు కథనాన్ని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల వాట్సప్ గ్రూపుల్లో హల్‌చల్ చేస్తుంది. ఉపాధ్యాయ సంఘ నాయకులు, ప్రధానోపాధ్యాయులు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు వెలుగు కథనాన్ని వైరల్ చేశారు.




విద్యాశాఖ వెలుగు కథనం పై స్పందించి సోషల్ మీడియా వేదిక గా పోస్ట్ పెట్టడం హర్షదాయకమని పలువురు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యావేత్తలు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభావితం చేసే కథనాలు ఇచ్చిన షణ్ముఖ వెలుగు పత్రిక యాజమన్యాంకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంచినీటి సరఫరాకు ఇబ్బందులు రాకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది

## ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

## రూ.424 కోట్లతో సమగ్ర మంచినీటి పథకానికి భూమి పూజ

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 4)




ఒంగోలు నగరంతో పాటు రూరల్ మండలాల్లో మంచి నీటి సరఫరాకు ఇబ్బందులు రాకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన రావు తెలిపారు. ఒంగోలు నియోజకవర్గం మండువవారి పాలెంలో అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ.424 కోట్ల రూపాయలతో సమగ్ర మంచినీటి పథకం భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలు బిఎన్ విజయ్ కుమార్, ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందని వెల్లడించారు. భారతదేశంలో అన్ని ప్రాంతాలకు మంచినీరు అందించాలని ప్రధాని మోదీ అమృత్ 2.0 పథకానికి నిధులు కేటాయించారని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు కూడా పథకం అమలుకు అవసరమైన రూ.424 కోట్లలో 40 శాతం నిధులు విడుదల చేశారన్నారు. కాంట్రాక్ట్ మేఘా కంపెనీ వారు 35 సెంటర్‌లలో పాడుకున్నారని తెలిపారు. ఒంగోలు నగరంలో దశాబ్దాల నుంచి త్రాగునీరు మూడు రోజులకు ఒకసారి మాత్రమే ఇవ్వగలిగే వారని కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోజూ నీళ్లు ఇవ్వగలిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ తెలిపారు. రూ.424 కోట్లతో అమృత్ 2.0 పథకంలో భాగంగా సమగ్ర మంచినీటి పథకానికి శనివారం భూమి పూజ చేశామ న్నారు. ఈ పథకం ద్వారా ఒంగోలులో 90 వేల ఇళ్లకు ప్రతిరోజూ మంచినీటి పథకం ద్వారా మంచినీరు అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుండ్లకమ్మ నుంచి ఇప్పటికే పైపు లైన్లు వేశామని, డిస్ట్రిబ్యూషన్ నెట్ వర్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 20 నెలల్లో పనులు పూర్తిచేసి ప్రతి రోజూ ఒంగోలు ▶మిగతా 4లో

# డిపిఆర్ఓ రమేష్‌కు ఘన వీడ్కోలు

## అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది కడపకు బదిలీ



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూలై 4)

ప్రకాశం జిల్లా పౌర సంబంధాల శాఖాధికారిగా విశిష్ట సేవలందించి, అసిస్టెంట్ డైరెక్టర్ గా పదోన్నతి పై కడప జిల్లాకు బదిలీ అవుతున్న సందర్భంగా ఆయనకు సమాచార శాఖ కార్యాలయ సిబ్బంది శనివారం ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో సిబ్బంది అందరూ కలిసి ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను బహూకరించారు. డిపిఆర్ఓగా 2024 జనవరిలో పదోన్నతి పొంది ఆయన ఒంగోలుకు వచ్చారు. ఎంతో సవాలుతో కూడుకున్న ఎన్నికల విధులను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు. ఆయన అంకితభావానికి గుర్తింపుగా అప్పటి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మకమైన ఉత్తమ అధికారి అవార్డును అందుకోవడం ఆయన పనితీరుకు నిదర్శనమని సిబ్బంది కొనియాడారు. విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధత, క్రమశిక్షణ, కార్యాలయ సిబ్బందితో స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించిన తీరు ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు. మీడియా రంగానికి, ప్రభుత్వానికి మధ్య ఒక బలమైన వారధిగా నిలిచి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారని, జిల్లాలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారని గుర్తుచేసుకున్నారు. పనిని ప్రేమిస్తూ, సిబ్బందికి ఎల్లప్పుడూ దిశానిర్దేశం చేసే ఇంతటి ఉత్తమ అధికారి కడప జిల్లాకు బదిలీ కావడం ఒంగోలు సమాచార శాఖకు తీరని లోటని ఉద్యోగులు, సిబ్బంది ఈ సందర్భంగా భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన కడప జిల్లాలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డివిజనల్ పీఆర్ఓ దుర్గా ప్రసాదరావు, సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి, సమాచారశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఒంగోలులో భారీ చోరీ

## 415 గ్రాముల బంగారం, 3 కిలోల వెండి, 50 కిలోల రాగి బిస్కెట్లు, రూ.7 లక్షల నగదు చోరీ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూలై 4)

ఒంగోలు పట్టణంలోని ఆశ్రమం వెనుక నివాసం ఉంటున్న అయినేని శ్రీనాథ్ గత నెల 30వ తేదీ రాత్రి కుటుంబంతో కలిసి పాండిచ్చేరి విహారయాత్రలకు వెళ్ళారు. వారు శనివారం రాత్రి సమయంలో ఇంటికి తిరిగి వచ్చారు. వచ్చి చూడగా డోర్ బ్రేక్ చేసినట్లు గుర్తించాడు. గుర్తు తెలియని దొంగలు ఇంటిలోని కప్‌బోర్డ్సులో ఉన్న 415 గ్రాముల బంగారం, 3 కిలోల వెండి వస్తువులు, 50 కిలోల రాగి బిస్కెట్లు, రూ.7 లక్షల నగదు అపహరణకు గురైనట్లు గుర్తించాడు. అయినేని శ్రీనాథ్ గాంధీ రోడ్డులోని రామాలయం దగ్గర ఉన్న శివశంకర్ జ్యూవెలరీస్‌లో పనిచేస్తుంటాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తాలుకా సిఐ టి విజయ కృషి తెలిపారు. పోలీసులు, క్లూస్ టీం వేలి ముద్రలు సేకరిస్తున్నారు. ▶మిగతా 4లో





# మార్కాపురం పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జులై 4)

మార్కాపురం పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న పీజీఆర్ఎస్ భవనం, మరో భవన నిర్మాణానికి మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత, జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులుతో ▶మిగతా 4లో

# జిల్లాను అభివృద్ధి చేయడానికి అధికారులు మరింత దృష్టి సారించాలి

## ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి






(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 4)

కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని జిల్లాను అభివృద్ధి చేయడానికి అధికారులు మరింత దృష్టి సారించాలని ఒంగోలు పార్లమెంటు సభ్యులు శ్రీ.మాగుంట శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఆయన అధ్యక్షతన ప్రకాశం భవనంలో ' దిశా ' సమావేశం జరిగింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన రావు, బి.ఎన్.విజయ్ కుమార్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ప్రకాశం, మార్కాపురం జిల్లాల జాయింట్ కలెక్టర్లు కల్పనా కుమారి, పులి శ్రీనివాసులు ఇందులో పాల్గొన్నారు. ఉపాధి హామీ, జల జీవన్ మిషన్, వ్యవసాయ, విద్యుత్, విద్య, పబ్లిక్ హెల్త్, జాతీయ రహదారులు, బిఎస్ఎన్ఎల్, తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. జిల్లాలోని పరిస్థితులను పరిగణలోకి తీసుకొని అవసరమైన ప్రతిపాదనలు, నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం ద్వారా నిధులను సమర్థంగా వినియోగించుకోవాలని ఎంపీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మంత్రి స్వామి మాట్లాడుతూ జరుగుమల్లి నుంచి 16వ నెంబర్ రహదారిలోకి ప్రవేశించే ప్రదేశంలో ప్రమాదాలను నివారించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు పరిశీలించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు. సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని మంత్రి చెప్పారు. రామతీర్థం నుంచి నీటి సరఫరాలో ఎదురయ్యే సమస్యలపై తక్షణమే దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇతర నియోజకవర్గాలలో ఉపాధి హామీ పథకంలో మ్యాజిక్ డ్రైనేజీల పనులలో పురోగతి ఉందని, ఒంగోలు నియోజకవర్గంలో కూడా పనులను వేగవంతం చేయాలని అధికారులకు చెప్పారు. మేదరమెట్ల వద్ద ఉన్న మంచినీటి పథకం నుంచి ఒంగోలు నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాలకు కూడా మంచినీటి సదుపాయం ఉన్నందున వాటి పైపుల మరమ్మతులు, కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తపట్నంలో జలజీవన్ మిషన్ పథకం కింద పనులను కూడా వేగవంతం చేయాలని అన్నారు. ఒంగోలు నగరంలోని కిమ్స్ ఆసుపత్రి వద్ద, దసరాజు పల్లికి వెళ్లే మార్గం వద్ద జాతీయ రహదారిలోకి ప్రవేశించే సర్వీస్ రోడ్ల మరమ్మతులపై దృష్టి సారించాలని అధికారులకు చెప్పారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఉపాధి హామీ కూలీలకు పూర్తిస్థాయిలో వేతనాల చెల్లింపు జరగలేదని, ▶మిగతా 4లో

## ఘనంగా ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య 91వ జన్మదిన వేడుకలు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 4)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ స్వర్గీయ కొణిజేటి రోశయ్య 91వ జన్మదిన వేడుకలు స్థానిక యర్రగొండపాలెం మండలంలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై రోశయ్య చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒంగోలు మూర్తిరెడ్డి, మండల అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి, పట్టణ అధ్యక్షులు కందూరు కాశివిశ్వనాథ్, ప్రకాశం జిల్లా సెక్రెటరీ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, జడ్పీటీసీ విజయ్ భాస్కర్ సుబ్బారావు, కుందురు గురు, రమేష్, సంతోష్, సింగ ప్రసాద్, అరుణా బాయ్, పబ్బిశెట్టి శ్రీను, ఆర్యవైశ్య ముఖ్య నాయకులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలను, ఆయన రాజకీయ ప్రస్థానాన్ని, ఆయనతో ఉన్న అనుబంధాన్ని నాయకులు స్మరించుకున్నారు.

## కరేడు నుంచి తరలివెళ్లిన తెలుగు తమ్ముళ్లు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 4)

కందుకూరు పట్టణంలో ఏఎంసి మార్కెటింగ్ చైర్మన్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి కరేడు గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాం ఆధ్వర్యంలో కరేడు నుండి తెలుగు తమ్ముళ్ళు తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మెట్ట శ్రీనివాస్‌రెడ్డి, మర్రిబోయిన వెంకయ్య, కరేటు గోపాల్, కత్తి శివ, చలంచర్ల వెంకటేశ్వర్లు, కత్తి అంకమరావు, గంజి రామకోటయ్య, గంజి డేవిడ్, వాయల వెంకటేశ్వర్లు, సైకం కోటేశ్వరమ్మ, కరేటి ఏలియ, పున్నెపల్లి శ్రీనివాసులు, గడ్డం నవీన్, నాయుడు కోటయ్య, గంజి ఎలమందయ్య, మక్కే శోభన్ బాబు, మల్లవరపు సాయి, కేశవరపు శ్రీనివాసులు రెడ్డి ,మక్కే మురళి, మక్కే బాబురావు, పామంచి రామదాసు, ఊరా రమేష్, చిట్టా మల్లేశ్వరి , కృష్ణ,వాయుల జాలమ్మ , వాయిల శ్రీను పెల్లేటి శ్రీను, గుమ్మడి శ్రీను, వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 4)

మండల నూతన ఇంచార్జ్ తహసీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఉప్పాలపాటి విజయ్ భాస్కర్‌ను ముండ్ల దయాకర్, ముండ్ల యేసయ్యలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువ, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు.

# జిల్లాను అభివృద్ధి చేయడానికి అధికారులు మరింత దృష్టి సారించాలి









త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏడుకొండలపాడు వద్ద జాతీయ రహదారిపై డ్రైనేజీ సరిగ్గా లేకపోవడం వలన వర్షపు నీరు నిలిచిపోతోందని, సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. కనిగిరి ఎమ్మెల్యే మాట్లాడుతూ తన నియోజకవర్గంలోని డీజీ పేట వద్ద తాగునీటి కాలువకు జాతీయ రహదారి అడ్డుగా వస్తుందని అన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా వీటిపై దృష్టి సారించి ముందుగానే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పలువురు జడ్పిటిసిలు, ఎంపీపీలు మాట్లాడుతూ జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట విద్యుత్ దీపాలకు మరమ్మతులు / కొత్తవి ఏర్పాటు చేయడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఉపాధి హామీ పథకం కింద పొలాలకు వెళ్లే డొంక రోడ్లను ఇది చేయాలని అధికార దృష్టికి తెచ్చారు. కాగా, ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలపై సంబంధిత అధికారులు సమాధానం ఇచ్చారు. శాఖాపరంగా తీసుకుంటున్న చర్యలను వివరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యలపై మరింత దృష్టి సారించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, దిశా కమిటీ నామినేటెడ్ సభ్యులు కె. శ్రీనివాసరావు, బి.మార్క్ పాల్గొన్నారు.

## మార్కాపురం పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది





కలసి శంకుస్థాపన మహోత్సవంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కలెక్టరేట్ బిల్డింగ్ ప్రాంగణాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తున్నామని, త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురం జిల్లాలో అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని, ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్ది రైతులకు అన్ని రకాలుగా మేలు జరిగేటట్లు చేస్తామన్నారు. రూ.1290 కోట్లతో మార్కాపురం జిల్లాలో ఇంటింటికి పైపులైన్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## ఒంగోలులో భారీ చోరీ







## మంచినీటి సరఫరాకు ఇబ్బందులు రాకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది





నగరంతో పాటు, సంతనూతలపాడు నియోజకవర్గంలోని కొన్ని వార్డులకు ప్రతిరోజూ మంచినీరు అందిస్తామని ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ టి వెంకట కృష్ణయ్య, ఎంఈ ఏసయ్య, మేఘా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

### జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, జులై 4)

జిల్లాలో ఇటీవల కాలంలో అనారోగ్యంతో, రోడ్డు ప్రమాదాలలో మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యులకు ముగ్గురికి జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ లుగా నియమిస్తూ కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేస్తుంటారని, అటువంటి సిబ్బంది అకాల మరణం కుటుంబాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేస్తుందన్నారు. మరణించిన పోలీస్ సిబ్బంది కుటుంబాలు ఎదుర్కొనే ఆర్థిక, సామాజిక సమస్యలను, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారి కుటుంబంలోని అర్హత కలిగిన వ్యక్తులలో ఒకరికి ప్రభుత్వం కారుణ్య నియామకం కింద ఉద్యోగం కల్పిస్తూ ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందచేయడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యలతో మరణించిన డి మల్లిఖార్జున కుమార్తె డి మల్లిక కి, వేర్వేరు రోడ్డు ప్రమాదాలలో మరణించిన ఎస్ సతీష్ కుమార్ రాజు, సివిల్ కానిస్టేబుల్ సతీమణి అఖిలభారతికి, బి ముకుందర, సివిల్ కానిస్టేబుల్ సతీమణి పి భారతికి జిల్లా పోలీస్ కార్యాలయంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌లుగా నూతనంగా ఉద్యోగం మంజూరు చేయగా, జిల్లా ఎస్పీ నియామక ఉత్తర్వులు అందజేసి వారిని అభినందించారు. విధుల్లో తక్షణమే జాయిన్ అవ్వాలని, విధుల గురించి తెలుసుకోవాలని, తమకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ సూచించారు. కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్య వచ్చినా తమను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఓ ఏఓ జి సుజాత, సూపరింటెండెంట్ శ్రీనివాస నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఏపీఎన్‌జీజీఓల వినతి

### ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్న ఎమ్మెల్యే

(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జూలై 4)



ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీఎన్‌జీజీఓ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జేఏసీ ఛైర్మన్ అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర సెక్రటరీ జనరల్ ప్రసాద్, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డి.వి రమణల ఆదేశాల మేరకు కడప జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు, మైదుకూరు తాలూకా అధ్యక్షులు గజ్జల చంద్రమౌళి నేతృత్వంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏపీఎన్‌జీజీఓ జిల్లా అధ్యక్షుడు బి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. తక్షణమే నూతన పీఆర్సీ కమిటీని నియమించి, మధ్యంతర భృతిని ప్రకటించేలా ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఎమ్మెల్యేను అభ్యర్థించారు. అలాగే సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.

**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే :** ఉద్యోగ సంఘాల నేతలు సమర్పించిన వినతిపత్రంపై మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సానుకూలంగా స్పందించారు. ఉద్యోగుల, పెన్షనర్ల సమస్యలన్నింటినీ ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లి, వాటి త్వరితగతిన పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్‌జీజీఓ జిల్లా కార్యదర్శి పి నిత్యపూజయ్య, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి డి పద్మనాభరావు, మైదుకూరు తాలూకా కార్యదర్శి మాచనూరు రాఘవయ్య, ఉపాధ్యక్షులు రాజన్న, మహిళా విభాగం సంయుక్త కార్యదర్శి బిజె పద్మావతితో పాటు పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యం

**జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు**
**శాంతిభద్రతల పరిరక్షణతో పాటు**
**నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా కార్డన్ సెర్చ్**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)**

మాదక ద్రవ్యాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఒంగోలు రూరల్ సీఐ శేషగిరి రావు, ఒంగోలు సబ్ డివిజన్ ఎస్ఐలు మహేంద్ర, అజయ్ బాబు, నాగేంద్ర, సుధాకర్, ఫిరోజ్, శ్రీనివాస్, 45 పోలీస్ సిబ్బంది నాగులుప్పలపాడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో, పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 'ఆపరేషన్ వజ్రా ప్రహార్'లో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. తనిఖీలలో భాగంగా అనుమానిత వ్యక్తులు, నిషేధిత వస్తువులు, గంజాయి , ఇతర మాదక ద్రవ్యాల నిల్వ, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఇళ్లు, దుకాణాలు, పాత ముద్దాయిల నివాసాల్లో సోదాలు, వాహనాలు తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 5 ద్విచక్ర వాహనలను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఒంగోలు రూరల్ సిఐ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రజలు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల బానిసత్వం ఆర్థిక, కుటుంబ పరమైన సమస్యలకు దారితీస్తుందని, మత్తు పదార్థాల విక్రయం, వినియోగంపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారణలో చర్యలో భాగంగా వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తగా నడపాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. సైబర్ నేరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు ఫోన్ ద్వారా ఓటీపీలు చెప్పమని మోసపూరితంగా డబ్బులు దోచుకునే ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు.ఆధార్ కార్డులను అపరిచితులకు ఇవ్వకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ఆధార్ వివరాలను దుర్వినియోగం చేసి సిమ్ కార్డులు తీసుకుని నేరాలకు పాల్పడే అవకాశముందని తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీసులు లేదా డైల్112 లేదా పోలీస్ వాట్సప్ నెంబర్ 9121102266 తెలియజేయాలని ప్రజలను కోరారు.








## నియోజకవర్గంలో కొనసాగుతున్న సర్ పై ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పర్యటన



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జులై 4)**

యర్రగొండపాలెం నియోజకవర్గం యర్రగొండపాలెం మండలంలోని పట్టణ, పలు గ్రామాలకు సంబంధించిన బిఎల్ఏలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన సర్ గురించి వివరించి సర్ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్‌లు ఎదుర్కొంటున్న సమస్యలపై చంద్రశేఖర్ అవగాహన కల్పించారు అనంతరం పార్టీ అందుబాటులోకి తీసుకువచ్చిన మై బూత్ మై ఓటర్ యాప్‌ను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకుని వినియోగించుకోవాలని బిఎల్ఏ లకు సూచించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతుదారుల ఓట్లు తొలగించకుండా బిఎల్ఏలు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందజేయడంలో అలసత్వం ప్రదర్శించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తెలిపారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బిఎల్ఓలను గుర్తిస్తే ఎమ్మెల్యే కార్యాలయంకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## సర్ ప్రోగ్రాంలో పాల్గొన్న చింతలచెరువు




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జులై 4)**

కనిగిరి నియోజకవర్గం హనుమంతునిపాడు మండలం సీతారాంపురం స్వగ్రామంలో జరుగుతున్న సర్ కార్యక్రమానికి మాజీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చింతల చెరువు సత్యనారాయణరెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఓతో మాట్లాడుతూ సర్ కార్యక్రమం నిష్పక్షపాతంగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు ఉండే విధంగా చూడాలని కోరారు. గ్రామాలలో కనిగిరి నియోజకవర్గంలో పొట్టకూటి కోసం వలసలు పోయి బతుకుతున్న వారు ఎక్కువగా ఉన్నారని, వారికి నేటికి కూడా ఎన్యుమరేషన్ ఫారాలు అందలేదని ఆయన అన్నారు. అధికారులు స్పందించి గ్రామాల్లో లేని వారికి సమాచారం అందించి ఎన్యుమరేషన్ ఫారాలు అందించాలని, ఎవరికీ కూడా ఓటు తొలగించకుండా చూడాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో కందుల రమణారెడ్డి, కందుల యోగిరెడ్డి, దేవిరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డి, కలవకూరి చంద్రశేఖర్, తానిగుండల వెంకటేశ్వర్‌రెడ్డి, చింతలచెరువు లక్ష్మీనారాయణరెడ్డి, మారంరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

**జడ్జి బి రూప శ్రీ**



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 4)**

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా హైకోర్టు ఆదేశాల మేరకు శనివారం కనిగిరి కోర్టు ఆవరణంలో జూనియర్ సివిల్ జడ్జి బి. రూప శ్రీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జడ్జి బి. రూప శ్రీ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యత అని అన్నారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు,కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవే నిజమైన సంపద : ఎంఈవో

**విద్యార్థుల దాహార్తికి బాసటగా నిలిచిన**
**హిందీ ఉపాధ్యాయుడు సత్య రామారావు**

**(షణ్ముఖ వెలుగు, కంభం, జూలై 3)**



సమాజం బాగుంటేనే మనం బాగుంటామని, మన చుట్టూ ఉన్నవారు సంతోషంగా ఉంటేనే నిజమైన ఆనందం లభిస్తుందని విశ్వసిస్తూ సేవా కార్యక్రమాలను జీవితంలో భాగంగా చేసుకున్న వ్యక్తుల్లో కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు గూటూరి సత్య రామారావు ముందువరుసలో నిలుస్తారని మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ సత్తార్ వ్యాఖ్యానించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఉపాద్యాయులు సత్య రామారావు సొంత నిధులతో పాఠశాలకు తాగునీటి డ్రమ్ము, నీటి బబుల్లు, గ్లాసులను అందజేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన తాగునీటిని అందుబాటులో ఉంచేందుకు ఈ విరాళం ఎంతగానో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈవో అబ్దుల్ సత్తార్ మాట్లాడుతూ, సమాజానికి తిరిగి ఇవ్వాలనే గొప్ప మనసుతో సేవా కార్యక్రమాలు నిర్వహించే దాతలు అందరికీ ఆదర్శమని అన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని అవసరమైన వస్తువులను అందించడం గొప్ప సేవ అని కొనియాడారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు మరెందరో దాతలకు స్ఫూర్తినిస్తూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడతాయని పేర్కొన్నారు. హిందీ ఉపాధ్యాయులు గూటూరి సత్య రామారావు విద్యార్థుల పట్ల చూపుతున్న అంకితభావం, సామాజిక బాధ్యత, సేవా దృక్పథం ప్రశంసనీయమని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. విద్య అనేది పాఠాలు చెప్పడానికే పరిమితం కాకుండా విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడంలోనూ ఉపాధ్యాయుల ఔన్నత్యం వ్యక్తమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి అబ్దుల్ సత్తార్, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వై వీరనారాయణ, వైవి రావు, కె రమణారెడ్డి, పాండురంగబాబు, తదితర ఉపాధ్యాయులు పాల్గొని గూటూరి సత్య రామారావు సేవా కార్యక్రమాలను హర్షిస్తూ అభినందనలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న గూటూరి సత్య రామారావు వంటి ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శప్రాయులని పలువురు అభిప్రాయపడ్డారు.

## పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి డాక్టర్ చాపల వంశీ కృష్ణ ప్రత్యేక నోటు పుస్తకాల పంపిణీ



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)**

ఒంగోలు ,కొత్తపట్నం ప్రభుత్వ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి పేద విద్యార్థులకు ఉచితంగా అందజేయడానికి శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ చాపల శాంత కుమారి,డాక్టర్ చాపల వంశీ కృష్ణ మూడు వేల నోటు పుస్తకాలను ప్రత్యేకంగా రూపొందించారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపే ఉద్దేశంతో 2025-26 విద్యా సంవత్సరంలో అత్యధిక హాజరు మరియు ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఫోటోలు, ఉత్తమ, ఆదర్శ ఉపాధ్యాయుల ఫోటోలు, అలాగే పదో తరగతిలో ఈ సంవత్సరం జిల్లాలో మెరిసిన ఉత్తమ విద్యార్థుల ఫోటోలను కవర్ పేజీల మీద అందంగా ముద్రించడం జరిగింది. విద్య, ఆరోగ్యం మరియు సమాజ అభివృద్ధికి ఉపయోగపడే కార్యక్రమాలను నిర్వహిస్తున్న శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, గత పది సంవత్సరాలుగా వేలాది నోటు పుస్తకాలను ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేస్తూ ఉంది.

## ఘనంగా వంగవీటి మోహన్‌రంగా 79 వ జయంతి వేడుకలు

**రంగా ఆశయాలు ముందుకు తీసుకెళ్తాం**
**జయంతి వేడుకల్లో మంత్రి, ఎంపి, ఎమ్మెల్యేలు**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)**



వంగవీటి మోహన్ రంగా 79వ జయంతి కార్యక్రమం రాం నగర్ 1వ లైన్ లోని కాపు సంఘం కార్యాలయం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. రంగా విగ్రహానికి రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు, కనిగిరి, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, బిఎన్ విజయ్ కుమార్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కిరాల సంజీవరావు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగా బడుగు బలహీన వర్గాల కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తిని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం కోసం కాపు సంఘం అంతా కలిసికట్టుగా పని చేస్తామని తెలిపారు. ఒంగోలు నగర పార్టీ అధ్యక్షులు బండారు మదన్ మాట్లాడుతూ రంగా జయంతి వర్ధంతి కార్యక్రమాలు ఎంతో ఘనంగా జరుపుకోవడం కాపులకి చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా ప్రతినిధులు అందరూ వచ్చి రంగా విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉడా చైర్మన్ షేక్ రియాజ్, ఏఎంసి చైర్మన్ రాచగర్ల వెంకట్రావు, నరహరి సాంబయ్య, పసుపులేటి శ్రీనివాసులు, 15వ డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ, యాలటూరి రవి, పాలపర్తి లక్ష్మీనారాయణ, మారుతీరావు, చింతలపల్లి నారాయణ, శెట్టి పాపారావు, డాక్టర్ నరాశెట్టి శ్రీనివాసరావు, నారాశెట్టి రామ్మోహన్‌రావు, అంగులూరి రాంబాబు, లింగిశెట్టి సుబ్బారావు, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.





## వైభవంగా శ్రీ గొడ్రాలి కొండ తిరుమల నాథ స్వామి తిరునాళ్ల మహోత్సవం





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జులై 4)

మండలంలోని రాజంపల్లి గ్రామంలో వెలసిన శ్రీ గొడ్రాలి కొండ తిరుమల నాథ స్వామి వారి తిరునాళ్ల మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని, అనంతరం జరిగిన వైభవ రథోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల జయజయధ్వానాల నడుమ సాగిన రథాన్ని లాగి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఆ తిరుమలనాథ స్వామి వారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజల పై, రైతాంగం పై ఎల్లవేళలా ఉండాలని, అందరి జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని మనస్ఫూర్తిగా ఆ దేవదేవుడిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగ కార్యదర్శి ఏరువా శేషసేనా, నియోజకవర్గ వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి

### అందరికీ ఆదర్శం

### రాష్ట్ర సాంఘీక, సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జులై 4)

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. శనివారం ఆయన 129వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని గుంటూరు రోడ్డులో ఉన్న విగ్రహానికి ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, బి ఎన్ విజయ్ కుమార్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీ, ఒంగోలు పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, ఇతర ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీతారామరాజు స్వగృహాన్ని తాను గత ఏడాది సందర్శించానని చెప్పారు. దానిని వారసత్వ స్మారక స్థూపంగా రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. అదే విధంగా భోగాపురం విమానాశ్రయానికి కూడా సీతారామరాజు పేరు ప్రభుత్వం పెట్టిందన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ధైర్యంగా ముందుకుసాగిన అల్లూరి జీవితం, పోరాట స్ఫూర్తి భావితరాలకు తెలియచేయాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందన్నారు. ఎంపీ మాట్లాడుతూ అల్లూరి ఆశయ సాధన కోసం గిరిజనుల సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. రియాజ్ మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం యువతలో చైతన్యం నింపి పోరాట బాట పట్టించిన గొప్ప యోధుడు అల్లూరి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పి.వెంకటరమణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మి, సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, స్టెప్ సీఈఓ అర్జున్ నాయక్, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పిల్లలతో భోజనం చేసిన ఎంఈఓ



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, జులై 4)





మండల కేంద్రమైన మద్దిపూడి ఏపి పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి పిల్లలతో మధ్యన కూర్చుని భోజనం చేసిన ఎంఈఓ ఉయ్యాల శ్రీనివాసులు, శనివారం సాధారణ తనిఖీలో భాగంగా ఆయన పాఠశాలల పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం మోడల్ స్కూల్ గా ఎంపిక చేయడం జరిగిందని ఐదుగురు ఉపాధ్యాయులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సి విద్యార్థిని విద్యార్థులు కనుక నాణ్యమైన విద్యను అందించాలని ఆయన కోరారు. ముఖ్యంగా నవోదయ మరియు గురుకుల పాఠశాలలకు పైతరగతికి వెళ్లేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆయన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. అదే విధంగా దాతల సహకారంతో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాలలో పలు మౌలిక వసతులు కల్పించిన విషయాన్ని ప్రధాన ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి ఎంఈఓ శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా ఆయన ఆయా పనులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు దాతలను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం 15 మంది విద్యార్థిని, విద్యార్థులు త్రిబుల్ ఐటీలో చోటు దక్కించుకున్నారని ఆయన తెలిపారు. సిలబస్ వారీగా విద్యను బోధించాలని కూడా సూచించారు. ప్రత్యేకించి కుకింగ్ ఏజెన్సీలతో మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించాలని కుకింగ్ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఉపాధ్యాయినిలు లీలావతి, అనూష, ఉషారాణి, తదితరులు ఉన్నారు.

# మాదిగల పుణ్యక్షేత్ర శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి షాలేంరాజ్

(షణ్ముఖ వెలుగు, కంభం, జులై 4)



జులై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ సందర్భంగా ఈదుముడిలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల మాదిగలు పాల్గొని వర్గీకరణ కోసం అమరులైన అమరులను స్మరించుకుంటూ భవిష్యత్ కార్యచరణకు శ్రీకారం చుట్టాలని వర్గీకరణ ఉద్యమంలో మాదిగలలో ఆత్మగౌరవం సాధించామని పోరాటపటిమను సాధించామని తర్వాతి లక్ష్యం రాజ్యాధికారిమే అని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 32 సంవత్సరాలలో మాదిగ దండోరా ఉద్యమంలో మాదిగలకు రాజకీయ చైతన్యం లేకుండా చేయడానికి ప్రధాన కారణం ఉద్యమ న్యాయకత్వమే అని మాదిగలలో రాజకీయ చైతన్యం కన్నా రాజకీయభానిసత్వమే నాయకత్వం నేర్పిందని, నాయకులు వివిధ రాజకీయ పార్టీలకు మద్దతునిస్తూ వారి స్వార్థం కోసం జాతిని వివిధ పార్టీల వద్ద తాకట్టుపెట్టి ఉద్యమాన్ని నడిపారని తెలిపారు. ప్రస్తుతం దేశంలో బిఆర్ అంబేద్కర్ లౌకిక ఆలోచన విధానం పై రాజ్యాంగంపై పాలకులు, కుట్ర పన్నుతున్నారని, రాజ్యాంగం లేని మనువాద వ్యవస్థను దేశంలో ప్రవేశపెట్టే విధంగా పావులు కదుపుతున్నారని, ఆకోవలోనే మాత విద్వేషాలను రెచ్చగొడుతూ దళితులపై ముస్లింలపై క్రైస్తవులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ద్వారా దళిత క్రైస్తవులపై 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను తెచ్చి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా లేకుండా చేసేందుకు ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని, చర్చికి వెళ్లినంత మాత్రాన సామాజిక అంటరానితనం ఎస్సీలకు వివక్ష పోతుందా అని ప్రశ్నించారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరించే హక్కు ఎవరికీ లేదని ఈ సందర్భంగా తెలిపారు. రాజ్యాంగాన్ని రక్షించుకొంటూ మనువాద వ్యవస్థ పై పోరుకు అన్ని వర్గాల వారు జులై 7న జరుగుతున్న సభకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నేదరపల్లి జయరాజ్, జిల్లా కార్యదర్శి గోన మోహన్ రావు, జాతీయ కార్యదర్శి బోడిచర్ల రాజు, బడ్డీటి భాస్కర్, అర్ధవీడు మండల అధ్యక్షులు పులుగుజ్జు సుబ్బారావు, నవీన్, రమేష్, సన్నీ, సాగర్, కొత్తపల్లి శ్యాం, టిటు ప్రసాద్, వినయ్, ప్రవీణ్, యేసు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా సీఎం చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారు

### రాజధాని పై జగన్ పూటకో మాట మాట్లాడడం సిగ్గుచేటు

### ఇచ్చిన మాట ప్రకారం కందుకూరును ప్రకాశం జిల్లాలో కలిపాం

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

### కందుకూరులో ఏఎంసి చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి స్వామి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జూలై 4)



అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా కందుకూరులో ఏఎంసీ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులతో కలిసి మంత్రి డోలా శ్రీ వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 ఏళ్ళు జగన్ తన విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని దివాలా తీయిస్తే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన సమర్థ నాయకత్వంతో సంపద సృష్టిస్తూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేస్తున్నాం. మెగా డిఎస్సితో 16 వేల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేసాం. తొమ్మిది నెలల తర్వాత వైసీపీ నిద్రలేచి డీఎస్సీలో అక్రమాలంటూ అసత్య ప్రచారాలు చేస్తోంది. యువతకి 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ దేశ విదేశాలు తిరిగి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకొస్తున్నారు. జగన్ రాజధానిపై పిచ్చోడి మాదిరి పూటకొక మాట మాట్లాడుతున్నాడు. మొన్నటి వరకు మూడు రాజధానులన్నారు, నేడు మావిగన్ అంటున్నాడు. అమరావతి రాజధానిగా పార్లమెంటు ఆమోదించి కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ సైతం ఇచ్చింది. ఇప్పుడు మావిగన్ అంటూ మాట్లాడటం ఎవరిని మభ్య పెట్టడానికి? రాష్ట్రంలో సుస్థిర అభివృద్ధి కొనసాగాలంటే కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు సుదీర్ఘకాలం ఆశీర్వదించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కోరారు.

## 7న కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సమీక్షా సమావేశం

### హాజరుకానున్న ఏఐసీసీ సహాయ కార్యదర్శి గణేష్ యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం పై సమీక్షా సమావేశం ఈ నెల 7వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా



మహారాష్ట్రకు చెందిన ఏఐసిసి సహాయ కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి కార్యదర్శి గణేష్ యాదవ్, అలాగే మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి లు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లాలో పార్టీ పనితీరు, సంస్థ గత నిర్మాణం, జిల్లాలో నెలకొన్న వివిధ సమస్యల పైన సమీక్ష జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యల పై చర్చ జరుగుతుందని, పూర్తిస్థాయిలో మండల, పట్టణ కమిటీల ఏర్పాటు, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను పోటీకి నిలిపే విషయం పై కూడా పూర్తిస్థాయిలో చర్చించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఓటర్ల సమగ్ర పరిశీలన పై క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యల పై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన రాష్ట్ర, జిల్లా నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు, (ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు) రాష్ట్ర, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, నగర, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, డివిజన్ కమిటీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొనాలని సైదా కోరారు.

## ఓటరు జాబితా పరిశీలన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జులై 4)

సర్ కార్యక్రమంలో భాగంగా కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ఇంటింటికీ (డోర్ టు డోర్) ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి టి అజయ్ కుమార్, కనిగిరి మున్సిపల్ కమిషనర్ పర్వతనేని శ్రీధర్ పాల్గొని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగుయువత అధ్యక్షులు అచ్చాల రవి, 1వ వార్డు అధ్యక్షులు ముకుందా, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ బర్త్ డే ఎమ్మెల్యే సార్
# ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి పుట్టినరోజు వేడుకలు

## కేక్ కటింగ్‌లు, అన్నదానాలు, సేవా కార్యక్రమాలు
## అభిమాన నేతకు శుభాకాంక్షల వెల్లువ








(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 4)

కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గ వ్యాప్తంగా శనివారం సందడిగా జరిగాయి. అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలియజేసేందుకు తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు, అధికారులు పోటీపడ్డారు. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటలకు, ఎమ్మెల్యే స్వగ్రామం బడేవారిపాలెంలో పండుగ వాతావరణం కనిపించింది. నియోజకవర్గంలోని పలువురు నేతలు కేకులు తీసుకొచ్చి ఎమ్మెల్యే గారి చేత కట్ చేయించి, ఆయనకు తినిపించారు. బర్త్ డే విషెస్ తెలియజేశారు. అదే సమయంలో కందుకూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. శనివారం ఉదయం కందుకూరులోని టిడిపి కార్యాలయంలో, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, నియోజవర్గ పరిశీలకురాలు శ్రావణి రెడ్డి తదితర నేతలు ఎమ్మెల్యేకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అక్కడ నుంచి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు చేరుకున్న ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వందల మంది క్యూ కట్టారు. పోలీసు, రెవిన్యూ, వ్యవసాయం, జిరాంజీ, ఎక్సైజ్, ఉపాధ్యాయులు, ఇంకా వివిధ శాఖల ఉద్యోగులు, జరుగుమల్లి మండల టిడిపి అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబ, ఇంకా పలువురు ఎమ్మెల్యే గారిని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గుడ్లూరు మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 50 కిలోల భారీ కేక్ తెప్పించి ఎమ్మెల్యే చేత కట్ చేయించారు. అనంతరం ఏఎంసి నూతన పాలకమండలి ప్రమాణస్వీకార వేదికపై, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ప్రత్యేకంగా కేక్ తెప్పించి ఎమ్మెల్యే చేత కట్ చేయించారు. అలాగే ఇంటూరి అభిమానుల ఆధ్వర్యంలో కూడా ఇదే కార్యక్రమం జరిగింది. సభా వేదికపై ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మార్కెట్ కమిటీ పాలకమండలి సభ్యులు, వివిధ పదవుల్లో ఉన్న కూటమి పార్టీల నేతలు ఎమ్మెల్యే నాగేశ్వరరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే నాగేశ్వరరావు గారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఇక పట్టణంలోని అన్న క్యాంటీన్‌లో చైర్మన్ ఉన్నం కొండలరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించడంతోపాటు రాత్రి పూట ఉచితంగా అన్న సేవ చేశారు. కందుకూరులోని స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలో ఐఎన్ఆర్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు. టీం సభ్యులు నల్లూరి సూర్యనారాయణ, సవిడిబోయిన వెంకటకృష్ణ, నాదెండ్ల మధు, మచ్చా మనోహర్, పీలా శ్రీను, గుమ్మా శివ, డాక్టర్ పవన్, భవనాసి వెంకటేశ్వర్లు, అత్తంటి శివకృష్ణ, నీలిశెట్టి శివరామకృష్ణ తదితరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. వలేటివారిపాలెం మండలం బడేవారిపాలెం ఎస్సీ కాలనీలో టిడిపి నాయకుడు కోరుకొండ అంజిబాబు ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, అంగన్వాడి చిన్నారులకు నోటు పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఇంటూరి శంకరయ్య, తానికొండ శ్రీను, కొమ్మి కృష్ణ, దార్ల సుబ్బారావు, లింగాబత్తిన మాల్యాద్రి, పత్తిపాటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుసోదరులకు ప్రభుత్వం రాయితీ పై కందివిత్తనాల సరఫరా
## సోమవారం నుండి రైతుల పేర్లు నమోదు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 4)

రైతు బాగుంటేనే, ప్రజలు సుభిక్షంగా ఉంటారని రాష్ట్ర ప్రభుత్వ తలంపు. కావున రాష్ట్ర ప్రభుత్వం రైతు సోదరులందరు సకాలంలో కంది పంటను సాగుచేసుకోవాలనే ఉద్దేశంతో ఎల్ఆర్జి 52 రకం కంది విత్తనాలు 4 కేజీల పూర్తి ధర రూ.482 కాగా అందులో ప్రభుత్వం రూ.120ల రాయితీతో కేవలం రూ.362లకే రైతులకు రైతుసేవ కేంద్రాల నుండి సరఫరా చేయడం జరుగుతుందని మండల వ్యవసాయాధికారిని పి జోష్ణ దేవి తెలిపారు. కంది విత్తనాలు కావలసిన రైతు సోదరులందరు సోమవారం నుండి రైతు సేవ కేంద్రాలలో పేర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, తమ పేర్లను నమోదు చేసుకోవడానికి కార్యాలయానికి వెళ్ళేటప్పుడు ప్రతి రైతు తమ వెంట పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ కాపీ, ఆధార్ జిరాక్స్, సెల్‌నెంబర్లతో సంబంధిత అధికారులను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తమ పేర్లను నమోదు చేసుకునేటప్పుడే డబ్బు చెల్లించాలన్నారు. అప్పుడు మాత్రమే ఇండెంట్ ప్రకారం ప్రభుత్వం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతు సోదరులందరు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కోరారు.

# ఘనంగా కాపునాడు ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గాల ఆత్మీయ సమావేశం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

శనివారం ఒంగోలులోని కర్నూల్ రోడ్డు, గ్రాండ్ హోటల్ నందు ఒంగోలు పార్లమెంట్ కాపునాడు ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ కాపుల పై ఎవరైనా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. అలాగే జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో కొంతమంది కాపు నాయకులు సమావేశాలు పెట్టి ఒకరు పై ఒకరు కాపు కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. వారందరికీ భవిష్యత్తులో రాష్ట్రంలోని కాపులందరూ తగిన సమాధానం చెబుతారు. ఒంగోలు పార్లమెంట్ యువజన అధ్యక్షులు బండారు సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాపు కార్పొరేషన్ నిధులు ఇంతవరకు కేటాయించక పోవడం దురదృష్టకరమని కావున వెంటనే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన కాపు విద్యార్థిని అయినా బత్తిని భార్గవి ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాపునాడు ఉపాధ్యక్షులు పెద్ది శెట్టి నరసింహారాయల్, రాష్ట్ర కార్యదర్శి బండారు రామాంజనేయులు, సహాయ కార్యదర్శి ఈమని మదన్మోహన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీమన్నారాయణ, రాష్ట్ర మహిళా కాపునాడు ఉపాధ్యక్షురాలు నగుబోతు నిర్మల, జోన్ 4 మహిళా అధ్యక్షురాలు కొల్లా భువనేశ్వరి, కాపునాడు ట్రెజరర్ చెంగలశెట్టి సుధాకర్, జాయింట్ సెక్రెటరీగా నారాయణరావు, మార్కాపురం జిల్లా కాపునాడు కన్వీనర్ వెలుగోలు కాశీ విశ్వనాథ్, నియోజకవర్గ, మండలాల కాపునాడు కమిటీ సభ్యులు, మహిళా కాపునాడు సభ్యులు, యువకాపునాడు సభ్యులు పాల్గొన్నారు.

# మధురకవి మల్లవరపు జాన్ శత జయంతి సదస్సుకు ఏర్పాట్లు
## ఈ నెల 12న కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహణ



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జూలై 4)

తెలుగు సాహిత్య రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన మధురకవి మల్లవరపు జాన్ శత జయంతి వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 12న కేంద్ర సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహించనున్నట్లు మల్లవరపు జాన్ మధుర సాహిత్య భారతి గౌరవాధ్యక్షులు డాక్టర్ బి. జవహర్ వెల్లడించారు. ఈ మేరకు చీమకుర్తిలో సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.జవహర్ మాట్లాడుతూ మధురకవి మల్లవరపు జాన్ తెలుగు సాహిత్య ప్రపంచంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు. మహాకవి జాషువా సమకాలంలో జీవించిన జాన్, తన పద్యాల ద్వారా సామాన్య ప్రజలకు సాహిత్యాన్ని చేరువ చేశారని అన్నారు. సాహిత్యం అనేది కేవలం పండితులకు మాత్రమే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో భాగం కావాలని భావించిన కవుల్లో మల్లవరపు జాన్ ఒకరని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న వాస్తవ పరిస్థితులను, మానవ సంబంధాలను, సామాజిక విలువలను, ప్రజల జీవిత విధానాన్ని పద్యాల రూపంలో సులభమైన భాషలో ప్రజలకు అందించడంలో జాన్ ప్రత్యేక గుర్తింపు పొందారని వివరించారు. ఆయన రచనలు సాహిత్య ప్రియులకు మాత్రమే కాకుండా సాధారణ పాఠకులను కూడా ఆకట్టుకునే విధంగా ఉండేవని తెలిపారు. కేంద్ర మానవ వనరులశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న ప్రతిష్టాత్మక సాహిత్య అకాడమీ ఈ శత జయంతి సదస్సును నిర్వహించడం సాహిత్య రంగానికి గౌరవకర విషయమని ఆయన అన్నారు. ఈ సదస్సులో పలు విశ్వవిద్యాలయాలకు చెందిన ఆచార్యులు, పరిశోధకులు, సాహిత్యవేత్తలు, కవులు పాల్గొని మల్లవరపు జాన్ పద్య కవిత్వ విశిష్టత, ఆయన సాహిత్య సేవలు, తెలుగు సాహిత్యంపై చూపిన ప్రభావం వంటి అంశాలపై ప్రత్యేక ఉపన్యాసాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సదస్సు ద్వారా యువతకు తెలుగు సాహిత్యంపై మరింత అవగాహన పెరగడంతో పాటు, మల్లవరపు జాన్ వంటి మహనీయుల సాహిత్య వారసత్వం కొత్త తరాలకు చేరువయ్యే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జానుడి సెంటర్ ఫర్ లిటరేచర్ అండ్ ఆర్ట్స్ అధ్యక్షుడు ఎద్దు విజయకుమార్, కార్యదర్శి డాక్టర్ నూకతోటి రవికుమార్, సాహిత్యవేత్త మల్లవరపు ప్రభాకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
## పిఆర్‌సి మంజూరు చేయాలి
## డిఏలు విడుదల చేయాలి
## సరెండర్ లీవ్, డిఏ, పిఆర్‌సి బకాయిలు చెల్లించాలి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జులై 4)

పకాశం భవనంలో రాష్ట్ర ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక, పెన్షనర్ల సంయుక్త కార్యాచరణ సమితి (జేఏసి) పిలుపు మేరకు ప్రకాశం జిల్లా జేఏసి కమిటీ ఛైర్మెన్ కె శరత్ బాబు, జిల్లా కన్వీనర్ షేక్ అబ్దుల్ హై ఆధ్వర్యంలో జిల్లా ప్రాతినిధ్యపు లేఖను సాంఘిక సంక్షేమ దివ్యాంగుల సీనియర్ సిటిజన్స్, స్వర్ణ గ్రామ శాఖా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి యన్ విజయ్ కుమార్‌ని ఒంగోలులోని ప్రకాశం భవనంలో కలసి అందజేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తక్షణమే ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల మీద చర్చించాలని, 12వ పిఆర్సి కమిషన్‌ను వెయ్యాలని, తక్షణమే ఐఆర్ ప్రకటించాలని , హెల్త్ కార్డ్స్ పథకాన్ని సక్రమంగా అమలు జరిగేలా చూడాలని, ఉద్యోగులకు సరెండర్ లీవ్, డిఎల బకాయిలు చెల్లించాలని, పీఆర్సీ బకాయిలు చెల్లించాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు వచ్చేలా కేంద్రప్రభుత్వం చట్ట సవరణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని చనిపోయిన సిపియస్ కుటుంబాలకు 121వ జీఓకు సవరణ ఇస్తూ వారి కంట్రీ బ్యూషన్ వారికి చెల్లించాలని, పెన్షనర్లకు గత ప్రభుత్వం తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ ను వెంటనే మంజూరు చేయాలని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు నోషనల్ ఇంక్రిమెంట్లు మరియు ఆటోమేటిక్ అడ్వాన్స్మెనెట్ స్కీం అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వ ఫథకాలలో భాగస్వామ్యం కలుగ చేయాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ప్రజాప్రతినిధులను కోరారు. పై సమస్య లు వెంటనే పరిష్కరించాలని జూలై 26 లోగా పరిష్కరించక పోతే రాష్ట్ర జేఏసి ఛైర్మెన్ అలపర్తి విద్యాసాగర్, సెక్రటరీ కెయస్‌యస్ ప్రసాద్ నేతృత్వంలో తదుపరి కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కో ఛైర్మన్ ఆర్‌సిహెచ్ కృష్ణారెడ్డి, ఆర్ అంజయ్య ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్, ఎం లక్ష్మీనారాయణ ఏపిటి ఎఫ్ 1938, వైస్ ఛైర్మన్‌లు బి శేషారావు ఏపిటిఎఫ్ 257, తెల్ల మేకల శ్రీనివాసరావు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అసోసియేషన్, ఎన్ వి కృష్ణ ఏపీ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్, జి ఈశ్వర్‌రెడ్డి ఏపీ పిఆర్ డిప్లొమా ఇంజనీర్ అసోసియేషన్, ఎం కోటేశ్వరరావు, ఏపీ వెటర్నరీ ఎంప్లాయిస్ జేఏసీ, జాయింట్ సెక్రెటరీలు ఎన్ ఉదయలక్ష్మి, ఏపీ గవర్నమెంట్ నర్స్ అసోసియేషన్ , కే శ్రీనివాసరావు పే అండ్ అకౌంట్స్ ఎంప్లాయ్ అసోసియేషన్, జి శివ శంకర్ ఎస్‌టియు, మహా విష్ణు స్వర్ణ వార్డ్ స్వర్ణ గ్రామ ఎంప్లాయ్ అసోసియేషన్,కే రామయ్య ఏపీ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్, బి అంకిరెడ్డి, ఏపీ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ కిషోర్ ఏపీ ఎన్జీవో, ట్రెజరర్ కె శివకుమార్ ఏపీఎన్జీవో,ఈసీ మెంబర్లు వి శివ లీల ఏపీ ఎడ్యుకేషనల్ మినిస్ట్రీయల్ సర్వీస్ అసోసియేషన్, టి లింగయ్య, ఏపీ హాస్టల్ వెల్ఫేర్ అసోసియేషన్, బి వై సుబ్బారెడ్డి ఏపీ ఇరిగేషన్ ఆర్ అండ్ బి ,ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్,డి శ్రీనివాసులు ఏపీ టెక్నికల్ ఆఫీసర్ అసోసియేషన్ మరియు హియరింగ్ హ్యాండీ క్యాపిడ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె సత్యనారాయణ, మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల నాయకులు పి రామాంజనేయులు, ఒంగోలు పట్టణ జేఏసి ఛైర్మెన్ కొత్తపల్లి మంజేష్, కన్వీనర్ షేక్ మగ్దుమ్ షరీఫ్, ఆర్‌సిహెచ్ అంజయ్య, కె ప్రసాదరావు, షాలమ్ రాజు, జనార్దన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు కొనుగోలు ధర పెరిగే దిశగా బ్రైట్ పొగాకును వేలంకి తేవాలి

(షణ్ముఖ వెలుగు,ఒంగోలు, జులై 4)

పొగాకు వేలం ఊపొందుకునేలా కిలో రూ.200కు కొనుగోలు చేసేలా పొగాకు రైతులు కోల్డ్ స్టోరేజీలలో దాచిన కొంతమేర బ్రైట్ పొగాకును వేలం కేంద్రాలకు తీసుకురావాలని పొగాకు బోర్డు సెక్రటరీ ఇంచార్జ్, వేణుగోపాల్, రీజనల్ మేనేజర్ జిఎల్‌కె ప్రసాద్ సూచించారు. ఒంగోలులోని పొగాకు బోర్డు రీజనల్ కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు బోర్డు సెక్రెటరీ, ఇంచార్జ్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఈ ఏడాది వాతావరణం సక్రమంగా అనుకూలించక గత ఏడాదితో పోలిస్తే బ్రైట్ పొగాకు తక్కువగా వచ్చిందన్నారు. అంతేకాకుండా ఉత్పత్తి కూడా గణనీయంగా పెరిగిందన్నారు. అంతర్జాతీయంగా షిప్పింగ్ ఫెసిలిటీ మందగించడం, దుబాయ్ మార్కెట్ గణనీయంగా పడిపోవడం, విదేశాల నుండి పొగాకు కొనుగోలు చేస్తామని ఇచ్చిన హామీల మేర విదేశీ వ్యాపారులు పొగాకు కొనుగోలు సక్రమంగా చేయకపోవడం వలన పొగాకు వేలం కేంద్రాల వద్ద పొగాకు వేలం మందకొడిగా సాగుతుందని, రైతులు కూడా ఒకే రకమైన పొగాకు తీసుకురావడం వల్ల వ్యాపారులు పొగాకు కొనుగోలు చేసేందుకు విముఖత చూపుతున్నారని, అలాగే వ్యాపారులు కూడా పూర్తిస్థాయిలో వేలంలో పాల్గొనడం లేదని దీంతో ఈ పరిస్థితి అంతా పొగాకు రైతుల ఆశలపై పడిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సరాసరిన కిలో పొగాకు రూ. 200కు కొనుగోలు చేయించేలా బయ్యర్లతో మాట్లాడుతూ,రైతులను, వ్యాపారులను సమన్వయం చేస్తూ పొగాకు బోర్డు పారదర్శకంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. వేలంలో పాల్గొనని వ్యాపారులకు నోటీసులు అందిస్తున్నామని, వారు ఇలాగే కొనసాగితే వారి లైసెన్సు రద్దు చేస్తామని, బయర్లు కేవలం మొదటి లైన్ కొనుగోలు వరకు మాత్రమే ఉండకుండా వేలం చివరి వరకు ఉండేలా మాట్లాడుతున్నామని పేర్కొన్నారు. రైతులు నిరాశ చెందవద్దని, ఒక నెల ఆలస్యమైనా పొగాకు చివరి ఆకు వరకు కొనుగోలు చేయించేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని, అందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడుతున్నామని తెలిపారు. రీజనల్ మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటివరకు పొదిలి వేలం కేంద్రంలో సరాసరిన కిలో రూ. 214.57 కు కొనుగోలు చేయించామని, కనిగిరి పొగాకు వేలం కేంద్రంలో కిలో రూ. 212. 88 కు కొనుగోలు చేయించామని, కందుకూరు -1 పొగాకు వేలం కేంద్రంలో కిలో పొగాకు రూ.219.93 కు కొనుగోలు చేయించామని, కందుకూరు -2 పొగాకు వేలం కేంద్రంలో కిలో పొగాకును రూ. 214.30 కు కొనుగోలు చేయించామని, కలిగిరి పొగాకు వేలం కేంద్రంలో కిలో పొగాకును రూ. 221.25 కు కొనుగోలు చేయించామని, డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో కిలో పొగాకును రూ. 223.64 కు కొనుగోలు చేయించామని, వెల్లంపల్లి-2 పొగాకు వేలం కేంద్రంలో కిలో పొగాకును రూ. 200.31 కు కొనుగోలు చేయించామని, ఒంగోలు-1 పొగాకు వేలం కేంద్రంలో కిలో పొగాకును సరాసరిన రూ. 201.84 కు కొనుగోలు చేయించామని, ఒంగోలు -2 పొగాకు వేలం కేంద్రంలో కిలో పొగాకును రూ. 202.25 కు కొనుగోలు చేయించామని, టంగుటూరు-1 పొగాకు వేలం కేంద్రంలో రూ. 211.28 కు పొగాకును కొనుగోలు చేయించామని, కొండపి పొగాకు వేలం కేంద్రంలో కిలో పొగాకు సరాసరిన రూ. 216.88 కి కొనుగోలు చేయించామని తెలిపారు. ఈ లెక్కన ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు కిలో పొగాకును సరాసరిన రూ. 200 కు తగ్గకుండా పొగాకు వ్యాపారులు చే కొనుగోలు చేయించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.

**యావరేజ్ కిలో పొగాకు రూ.200 కు తగ్గకుండా ఉండేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం**

**బయ్యర్లందరూ వేలంలో పాల్గొనేలా నోటీసులు అందిస్తున్నాం**

**ఒక నెల ఆలస్యం అయినా అనాథరైజ్డ్ పొగాకు సైతం పూర్తిస్థాయిలో కొనుగోలు చేయిస్తాం**

**మీడియా సమావేశంలో పొగాకు బోర్డు సెక్రటరీ ఇంచార్జ్ వేణుగోపాల్, ఆర్ఎం ప్రసాద్ వెల్లడి**



# ఘనంగా డాక్టర్ కొణిజేటి రోశయ్య జయంతి



(షణ్ముఖ వెలుగు, చీరాల, జులై 4)

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ కొణిజేటి రోశయ్య 93వ జయంతిని శనివారం చీరాలలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ క్లాత్ మార్కెట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దూరి మహేంద్రనాథ్ పాల్గొని డాక్టర్ కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహేంద్రనాథ్ మాట్లాడుతూ, రోశయ్య నిజాయితీ, నిరాడంబరతకు మారుపేరని, రాష్ట్రానికి, ముఖ్యంగా చీరాల నియోజకవర్గ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. అనంతరం నాయకులు రోశయ్య కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు దొగుపర్తి సురేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కౌతవరపు జనార్ధన్, వైస్ చైర్మన్ రమేష్, సీనియర్ నాయకులు ప్రత్తి వెంకట సుబ్బారావు, వేముల చంద్రశేఖర్, శ్రీరామ్ వేణు, కృష్ణమోహన్, మాజీ మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, మాజీ వైస్ చైర్మన్ సుబ్బయ్య, గుగ్గిలం లలితకుమారి, దాసరి నాగేంద్ర మణి, పోలకం చంద్రశేఖర్, బాలకృష్ణతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జులై 7న మార్కాపురంలో జరుగు ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ సభను జయప్రదం చేయండి

**వర్ల దేవదాసు మాదిగ**



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జులై 4)

ఎస్సీ రిజర్వేషన్లను ఏబిసిడిలుగా వర్గీకరించి ఎస్సీ లోని 59 కులాలకు వారి వారి జనాభా దామాషా ప్రకారం సమాన పంపిణి చేయాలని స్థాపించిన ఉద్యమం వర్గీకరణ సాధించి జులై 7నాటికి 31 సంవత్సరం పూర్తి చేసుకుని 32వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నూతన జిల్లాగా ఏర్పడిన మార్కాపురంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ సభను జరుగుతున్నట్లు మార్కాపురం జిల్లా ఇన్చార్జి వర్ల దేవదాసు మాదిగ విలేకరుల సమావేశం ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ సభకు ముఖ్య అతిథులుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రుద్రపోగు సురేష్ మాదిగ విచ్చే యుచున్నారు. అంతే కాకుండా మాదిగలకు ఆత్మగౌరవంతో పాటు హక్కులు సాధించి వర్గీకరణ ద్వారా మాదిగ జాతికి వందేళ్ళ బంగారు భవిష్యత్తునిచ్చిన,అదేవిధంగా సమాజానికి ఆరోగ్యశ్రీ తో పాటు వికలాంగుల పెన్షన్ పెంచడం కోసం ఎస్సీ ఎస్టీలకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కాపాడడం తో పాటు ఇలాంటి ఎన్నో మానవతా ఉద్యమాలు చేసిన మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవం సందర్భంగా సభలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు కూడా తెలియజేయడం జరుగుతుందని వారు తెలిపారు. కావున జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గశీలోని అన్ని నియోజకవర్గాల తో పాటు మండలంలో ఉన్న ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ,అనుభవ సంఘాల నాయకులు తో పాటు మందకృష్ణ మాదిరి అభిమానులు ఉద్యమ శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ మాదిగ ఎం ఈ ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చేదూరి వెంకటేష్ మాదిగ మాదిగ విద్యార్థి సమాఖ్య జిల్లా అధ్యక్షులు చేదురి అశోక్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎర్రగొండపాలెం మండల అధ్యక్షులు బరిగేల దాసు మాదిగ పీహెచ్డీఎస్ నాయకులు పెద్దమార్కు మాదిగ గుర్రపుశాల ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముండ్ల యలమంద మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ సాంస్కృతిక యోధుడు అరుణోదయ నాగన్నకు విప్లవ జోహార్లు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జులై 4)

అరుణోదయ నాగన్న సంతాప సభ పిడియస్‌యు ఆధ్వర్యంలో విప్లవ సాంస్కృతిక సమరయోధుడు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపక సభ్యుడు పరకాల నాగన్న, అరుణోదయ నాగన్న శుక్రవారం తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో చనిపోయాడు. ఆయనకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం( పిడియస్‌యు) విప్లవ జోహార్లు అర్పిస్తుంది. వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తుందని పిడియస్‌యు మాజీ నాయకులు కామ్రేడ్ ఆర్ మోహన్ అన్నారు. ఉలవపాడు మండల కేంద్రంలో పీడీయస్ యు ఆధ్వర్యంలో కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభ జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ ఆర్,మోహన్ మాట్లాడుతూ తన ఇంటి పేరుని అరుణోదయ నాగన్న గా కొనసాగిన విప్లవ సాంస్కృతిక సమరయోధుడు కామ్రేడ్ నాగన్న ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాజా రామ్ గ్రామంలో పేద కుటుంబంలో జన్మించారు. గీత కార్మికుడిగా జీవితం కొనసాగిస్తూ విప్లవ రాజకీయాల వైపు ఆకర్షితుడయ్యాడని, ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో పి డి ఎస్ యు నాయకుడు కామ్రేడ్ శ్రీపాద శ్రీహరి చీకటి గంట్ల అడవుల్లో ఎన్ కౌంటర్ అమరత్వం పొందడంతో కామ్రేడ్ నాగన్న విప్లవ రాజకీయాల వైపు ప్రయాణం చేసి పూర్తి కాలం కార్యకర్తగా వచ్చాడని, 1980లో ఒంగోలులో జరిగిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యాడన్నారు. కామ్రేడ్ నాగన్నకు ఆయన భార్య లక్ష్మి ఆయన కుమారుడు అజయ్ ఉన్నారు. ఆయన తన యవ్వన జీవితం నుంచి చివరి వరకు విప్లవ సాంస్కృతిక సమరయోధుడుగా కొనసాగి పీడిత ప్రజల పక్షాన ప్రజల పాటలు గానం చేశాడన్నారు. పి డిఎస్‌యు మొదలు అనేక ప్రజా సంఘాల సభలలో ఆయన పాడిన “వీరగాథలు పాడరా” అనే పాట నేటికీ ప్రజల హృదయాల్లో నాటుకుపోయిందన్నారు. అమరుడు విప్లవ సింహం కామ్రేడ్ పోట్ల రామ నర్సయ్య బుర్రకథ కామ్రేడ్ కానూరు వెంకటేశ్వరరావు, కామ్రేడ్ అరుణోదయ రామారావులతో కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నలుమూలల చెప్పారని, కందుకూరులో పిడిఎస్‌యు ఉద్యమం అప్రతిహతంగా కొనసాగుతున్నప్పుడు 1980 నుంచి 1990 దశకం వరకు కామ్రేడ్ నాగన్న అనుబంధం ఉందని, కామ్రేడ్ నాగన్న మరణం విప్లవ సాంస్కృతి ఉద్యమానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కామ్రేడ్ నాగన్న ఆశయాలు సాధన కోసం కృషి చేయాలనినేటి యువతరానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు నాయకులు డి చందన్, పి సాయి, ఆర్ అవినాష్, పి కార్తీక్, కే అంకమ్మరావు, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మసాగర్ కట్ట పై ‘మెహబ్బత్’ సందడి

**పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని స్థానికుల వినతి**



(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 4)

వైఎస్ఆర్ జిల్లా బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని చారిత్రాత్మక బ్రహ్మసాగర్ కట్ట శనివారం ఉదయం సినిమా షూటింగ్‌తో కళకళలాడింది. ఇక్కడ నూతనంగా చిత్రీకరిస్తున్న ‘మెహబ్బత్’ సినిమా షూటింగ్‌ను తిలకించేందుకు మండల ప్రజలు, పరిసర ప్రాంతాల వాసులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. షూటింగ్‌లో నటిస్తున్న నటీనటులతో సెల్ఫీలు దిగేందుకు స్థానికులు పోటీ పడటంతో అక్కడ సందడి వాతావరణం నెలకొంది.




**కనువిందు చేస్తున్న ప్రకృతి అందాలు :** చుట్టూ పచ్చని కొండలు, ఆ కొండలపై తిరిగే గాలిమరలు (విండ్‌మిల్స్), మధ్యలో బ్రహ్మసాగర్ జలాశయంలోని నీటి సవ్వడులు ఈ ప్రాంతానికి సరికొత్త అందాన్ని తీసుకువచ్చాయి. పర్యాటక పరంగా ఎంతో అనుకూలమైన ఈ ప్రాంతంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తే, భవిష్యత్తులో ఇది అద్భుతమైన పర్యాటక కేంద్రంగా మారుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**కూటమి ప్రభుత్వంలో మారిన కట్ట రూపురేఖలు :** సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యానికి నోచుకోని బ్రహ్మసాగర్ కట్టపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొత్తగా రోడ్డు నిర్మించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మెరుగైన రహదారి సౌకర్యం ఏర్పడటంతో.. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వందలాది మంది ఉపాధ్యాయులు, యువత వాకింగ్ కోసం ఇక్కడికి తరలివస్తున్నారు.

**ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ చొరవ చూపాలి :** స్థానిక శాసనసభ్యులు సుధాకర్ యాదవ్‌కు బ్రహ్మంగారిమఠం సొంత మండలం కావడంతో, ఆయన ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు. బ్రహ్మసాగర్ జలాశయంలో బోటింగ్ సౌకర్యం కల్పించి, కట్ట పరిసరాల్లో అందమైన పార్కులు, పర్యాటకులకు అవసరమైన కనీస వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మాలకొండను దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి కుటుంబ సభ్యులు









(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జులై 5)

ప్రముఖ పుణ్యక్షేత్రం వలేటివారిపాలెం మండలం మాలకొండ పై వెలసిన శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే తన పుట్టినరోజు సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు ఎమ్మెల్యేకి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈవో శ్రీనివాసరెడ్డి, పలువురు నాయకులు ఎమ్మెలేకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# మైదుకూరులో ఆధ్యాత్మిక వెల్లువ

## రెండు ప్రధాన ఆలయ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్









**(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, జులై 4)**

మైదుకూరు నియోజకవర్గంలో శనివారం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నియోజకవర్గ పరిధిలో జరిగిన రెండు ప్రధాన ఆలయ కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్వాయపల్లెలో వైభవంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని సర్వాయపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు విచ్చేసిన ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్‌కి ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా ఉత్సవానికి వచ్చిన భక్తులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. బి కొత్తపల్లెలో శ్రీ సీతారామ స్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ అనంతరం ఖాజీపేట మండలం బి. కొత్తపల్లె గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సీతారామ స్వాముల వారి నూతన ఆలయ నిర్మాణానికి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తి కావాలని, ఈ పవిత్ర క్షేత్రం భక్తులకు ఒక గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా వెలుగొందాలని ఆకాంక్షించారు.

**నియోజకవర్గ ప్రగతి, ప్రజల క్షేమమే ధ్యేయం ఎమ్మెల్యే పుట్టా**

ఈ రెండు పవిత్ర కార్యక్రమాల సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే మైదుకూరు నియోజకవర్గం మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సే తన మొదటి ప్రాధాన్యతని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# వీలైనంత త్వరగా డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయండి

## జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశం





**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, జులై 4)**

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న ఎన్యూమరేషన్ డిజిటలైజేషన్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని బీఎల్వోలు, ఇతర సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ఆదేశించారు. శనివారం కొనకనమిట్ల మండల కేంద్రం తువ్వపాడు, అంబవరం, తదితర గ్రామాల్లో సర్ కార్యక్రమం జరుగుతున్న తీరును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమయం తక్కువగా ఉన్నందున సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన ఈ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ప్రజలు సైతం తీసుకున్న ఫారాలను పూర్తి చేసి బీఎల్ఓలకు అందజేయాలని సూచించారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి సమగ్రమైన ఓటర్ జాబితాకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కిషోర్, ఎంపీడీవో ఈశ్వరమ్మ, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల హక్కులకు ఎన్డీయే ప్రభుత్వం భరోసా

## ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుతో భూముల పై పూర్తి హక్కులు రైతులకే

## రాజముద్రతో కొత్త పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జులై 4)**

నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలం సరికొండపాలెం గ్రామంలో నిర్వహించిన 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పాసు పుస్తకాలపై రాజకీయ నాయకుల ఫోటోలు ఉండటంతో బ్యాంకులు రుణాల మంజూరులో ఇబ్బందులు సృష్టించేవని, ఇప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం కేవలం ప్రభుత్వ అధికారిక రాజముద్రతో జీవితాంతం చెల్లుబాటు అయ్యే పాసు పుస్తకాలనుఅందిస్తోందన్నారు. వీటిలోని క్యూఆర్ కోడ్ ద్వారా భూమి వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని, ఏవైనా వివరాల్లో తప్పులు ఉంటే వీఆర్వోకు దరఖాస్తు చేస్తే 15 రోజుల్లో సవరణ చేసి కొత్త పుస్తకం అందజేస్తామని తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రైతుల భూ హక్కులను హరించేలా రూపొందించబడిందని జీవీ ఆంజనేయులు విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేసి రైతులకు పూర్తి హక్కులు కల్పించిందన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఉద్యోగాల కల్పనలో పూర్తిగా విఫలమైన వైసీపీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీసిందని, నాసిరకం మద్యం విక్రయాలతో ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టిందని ఆరోపించారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై కూడా జీవీ ఆంజనేయులు తీవ్ర విమర్శలు గుప్పించారు. దళితులు, పేదల భూముల ఆక్రమణల నుంచి ప్రభుత్వ భూముల వ్యవహారాల వరకు ఆయనపై పలు ఆరోపణలు చేస్తూ, ప్రజలు ఇప్పటికే ఆయనను తిరస్కరించారని అన్నారు. ప్రస్తుతం తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.రాష్ట్రంపై గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ ఎన్నికల హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జీవీ ఆంజనేయులు స్పష్టం చేశారు. రానున్న రెండు నుంచి మూడు నెలల్లో అర్హులైన వృద్ధులు, వితంతువులకు కొత్త పెన్షన్లు మంజూరు చేయడంతో పాటు, గ్రామాల్లో అర్హులైన పేదలకు ఇళ్లను మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే వినుకొండ కొండ ఘాట్ రోడ్డు, రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులు, గిరి ప్రదక్షిణ రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మూడోసారి తనను రికార్డు మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. అధికారులు కూటమి పార్టీ నాయకులు, రైతు సంఘ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# యునైటెడ్, అమెరికా యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న దూదేకుల పెద్ద మస్తాన్







**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జులై 4)**

ఒక సామాన్య కుటుంబంలో పుట్టి, అనేక కష్టనష్టాలకు ఓర్చి ఉన్నత చదువులు చదవక పోయినప్పటికీ తనకున్న పరిజ్ఞానంతో అంచలంచలుగా ఎదిగి తనకున్నంతలో ప్రజల మనిషిగా మండలంలోని ఒక కుగ్రామమైన కేతగుడిపి గ్రామంలో దూదేకుల కులంలో జన్మించి అదే గ్రామంలో అందరి మనిషిగా ఆయన ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను కొనసాగించి ఎంతో మంది పేద బలహీన వర్గాలకు అత్యంత సన్నిహితుడిగా, ఆదర్శవంతుడిగా మంచి స్నేహితుడిగా, తమదైన శైలిలో ఎంతో మంది పేదలకు సమారు 15 సంవత్సరముల నుండి ఎంతో కొంత నేను సైతం అంటూ కుల రహితంగా సహాయ, సహకారాలు ప్రజలకు అందిస్తూ ఒక సామాజిక కార్యకర్తగా, సేవా తత్పరతను చాటుకున్న వ్యక్తియే దూదేకుల పెద్ద మస్తాన్. ఇతని యొక్క సేవాభావాన్ని, ఆదర్శ విధానాలను గ్రామ పంచాయతీ ప్రజలకు నచ్చి 2020 సంవత్సరంలో గ్రామ ప్రజలందరూ గ్రామ సర్పంచ్‌గా ఎన్నుకోవడం జరిగింది. పంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి కూడా చేశాడు. దీంతో దూదేకుల పెద్దమస్తాన్ మండలంలోని గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల సంఘానికి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. దీంతో ఇతనికున్న వాక్చాతుర్యాన్ని, సామాజిక సేవను గుర్తించిన రాష్ట్ర దూదేకుల సంఘం ఇతనికి రాష్ట్ర స్థాయి పదవులలలో చోటుకల్పించడం జరిగింది. దీంతో ఏపీ రాష్ట్ర గవర్నర్‌తో కూడా ప్రశంసలు పొందారు. రాష్ట్ర ప్రభుత్వ నిధుల కోసం ఎదురు చూడకుండా పంచాయతీ ప్రజల అభ్యున్నతి కోసం అనునిత్యం కృషీవలుడుగా సుమారు 15 సంవత్సరాల పాటు అనేక రకాల సేవా కార్యక్రమాలను అద్భుతంగా ప్రజలకు అందించడంతో ఇతని దాతృత్వాన్ని, సామాజిక స్పృహను, సేవాతత్పరతను, మానవతామూర్తిగా, ప్రజలే దేవుడిగా భావించి చిన్న వయసులోనే ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను కొందరి పేదలకు ఆర్థికంగా ఊతం అందించి, సమాజానికి అత్యున్నత సేవలు అందించిన దూదేకుల పెద్ద మస్తాన్ సేవలను గుర్తించిన రాష్ట్ర దూదేకుల సంఘం శనివారం పాండిచ్చేరిలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో యునైటెడ్ అమెరికా యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా దూదేకుల పెద్ద మస్తాన్ మాట్లాడుతూ గౌరవ డాక్టరేట్ అనే బిరుదు ఇది కేవలం నాకు లభించింది కాదని, ఇది నా 15 సంవత్సరాల కాలంలో నేను చేస్తున్న సేవా కార్యక్రమాల్లో నాతో పాటు పాలుపంచుకున్న బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు, సహచర కుటుంబాలలోని ప్రతి ఒక్కరికి ఈ గౌరవం దక్కుతుందన్నారు. ఈ గుర్తింపు నాకు ఇంకా బాధ్యతను పెంచుతుందన్నారు. ఇంకా భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు చేయడానికి తమ వంతు శక్తివంచన లేకుండా ప్రజల సహాయ, సహకారాలు ఉన్నంతవరకు తన వంతు సమాజానికి సేవ చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు.

# నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు

## బొల్లా బ్రహ్మనాయుడు

## పల్నాడు జిల్లాని అభివృద్ధి చేస్తున్న ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుని చూసి వైసీపీ నాయకులకు భయం పట్టుకుంది

## యాగంటి మల్లికార్జునరావు

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జులై 4)**

నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు బొల్లా బ్రహ్మనాయుడు అని టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాచర్ల పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు మాట్లాడారు. వినుకొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇటీవల నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పై చేసిన వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనం. ప్రజల్లో ఆదరణ కోల్పోయిన నాయకులు ఇప్పుడు అసత్య ప్రచారం, వ్యక్తిగత విమర్శలనే రాజకీయ అస్త్రాలుగా ఉపయోగిస్తున్నారు.ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం వల్ల నిజాలు మారవు. ప్రజలకు సమాధానం చెప్పలేని వారు మీడియా ముందు మైకులు పట్టుకుని సంచలన వ్యాఖ్యలు చేస్తే ప్రజలు నమ్మే రోజులు పోయాయి. ఏవైనా ఆరోపణలు ఉంటే చట్టబద్ధమైన సంస్థల ముందు ఆధారాలతో ఉంచాలి. లేనిపక్షంలో ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ నాటకంగా మాత్రమే అవి మిగిలిపోతాయి అని వెల్లడించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుంటే, వాటిని ఎదుర్కోలేక వైసీపీ నాయకులు విష ప్రచారానికి దిగుతున్నారు. ప్రజా సమస్యలపై



మాట్లాడే ధైర్యం లేక వ్యక్తిగత విమర్శలతో రాజకీయ ఉనికి కాపాడుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారు..బొల్లా బ్రహ్మనాయుడు తనమీద ఉన్న కేసుల నుంచి ప్రజలను దృష్టి మళ్లించేందుకు చూడడం సిగ్గుచేటని హైదరాబాదులో ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించి అడ్డంగా దొరికిన మాట వాస్తవం కాదా తెలంగాణ కలెక్టర్, సబ్ కలెక్టర్, ఎమ్మార్వో సంతకాలు ఫోర్జరీ చేసి గండిపేటలో ప్రభుత్వం భూమిని కాజేయాలని చూస్తే తెలంగాణ గవర్నమెంట్ కేసు పెట్టి జైలుకు పంపించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు? నువ్వు జైలుకెళ్లడానికి ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలుకి ఏం సంబంధం బొల్లా బ్రహ్మనాయుడు అని ప్రశ్నించారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ పల్నాడు జిల్లా అభివృద్ధికు భారీ ఎత్తున కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువస్తూ పార్లమెంటు పరిధిలో ఉన్న నియోజకవర్గాలను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్తున్న వ్యక్తి లావు శ్రీకృష్ణదేవరాయులు అని వెల్లడించారు. అలాగే జిల్లా పరిధిలో ఉన్న ఎస్టీ, ఎస్సీ విద్యార్థి విద్యార్థులకు తన విజ్ఞాన్ యూనివర్సిటీలో ఉచిత విద్యను అందిస్తూ ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు జీవితాలకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్న విద్యాదాత మహోన్నతమైన వ్యక్తి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అని వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీలకు మంచి జీవితం అందించాలని చూస్తున్న ఎంపీ ఎక్కడ 2019 -24 వైసిపి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అధికారాన్ని అడ్డం పెట్టుకొని బొల్లాపల్లి ఈపూరు, వెల్లటూరు, వినుకొండ టౌన్ లో వెంచర్లు, ఎస్సీ, ఎస్టీ భూములు దౌర్జన్యంగా ఆక్రమించుకొని వారికి తీవ్రమైన అన్యాయం చేసింది నువ్వు కాదా బొల్లా బ్రహ్మనాయుడు అని ప్రశ్నించారు. అక్షరజ్ఞానం లేని నువ్వు కోట్లాది రూపాయలు ఎలా సంపాదించావు. పాలు, పెరుగు అమ్మి సంపాదించావా అని ప్రశ్నించారు? అవినీతి మరకలేని మా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మీద మీ వైసీపీ పార్టీకి బ్రాండ్ అయిన లిక్కర్ కేసులు మా ఎంపీ లావు కి ఆ మరకను అంటించాలని చూస్తున్నావు బొల్లా. ఢిల్లీని మించిన లిక్కర్ స్కామ్ చేసింది వైసిపి పార్టీ అని దేశమంతా చర్చించుకుంటున్నారని వెల్లడించారు. లిక్కర్ కేసులో చాలా మంది వైసిపి నాయకులు జైలుకెళ్ళింది వాస్తవం కాదా అని, లిక్కర్ కేసులో జైలుకెళ్తున్న మీరు, మీ వైసీపీ పార్టీ నాయకులు లిక్కర్ వ్యాపారాలతో ఎటువంటి సంబంధం లేని మా ఎంపీ లావు మీద లిక్కర్ నిందలు వేయటం ఎంతవరకు సమంజసం అని మండిపడ్డారు. నిస్వార్ధంగా పల్నాడు ప్రజలకు సేవ చేయడానికి, రాష్ట్ర అభివృద్ధి కొరకు రాజకీయాల్లో వచ్చారే తప్ప అక్రమ సంపాదన కోసం కాదు అనే విషయాన్ని నువ్వు గుర్తుంచుకో అని హీతబోధ చేశారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మీద చేసిన అసత్య ఆరోపణలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బొల్లా బ్రహ్మనాయుడు ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు, కూటమి నాయకులం నీకు తగిన బుద్ధి చెబుతామన్నారు.